ప్రజాశక్తి
శుక్రవారం 21 జూన్ 2024
8 పేజీలు

విశాఖపట్నం

అనకాపల్లి

నగరం మండుతోంది..
సముద్రం పొంగుతోంది

భూ తాపం పెరగడంపై పర్యావరణవేత్తల్లో ఆందోళన

ప్రజాశక్తి - గ్రేటర్ విశాఖ బ్యూరో

గడచిన కొద్ది రోజులుగా విశాఖ నగరం మండుతోంది. తీరంలో సముద్ర కెరటాలు ఉప్పొంగుతున్నాయి. ఒడ్డునగల ఇసుక తిన్నెలన్నీ కెరటాలతో కొట్టుకుపోతున్న పరిస్థితులు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఒక్కమాటలో చెప్పాలంటే తీరం నిత్యం కోతకు గురౌతోంది. కోతకు గురికాకుండా డ్రెడ్జింగ్ కార్పొరేషన్ వైజాగ్ పోర్టు సహకారంతో తీరంలోని ఇసుకను సముద్రం మధ్యకు తీసుకెళ్లేందుకు బీచ్ నౌరిష్‌మెంట్ చేపడుతున్నా ఫలితం తాత్కాలికంగానే ఉంటోంది. ఓ వైపు మండుతున్న ఎండలు.. మరోవైపు సముద్రపు కెరటాలతో తీరం కోత.. వెరసి ప్రజలను ఆందోళనకు గురిచేస్తున్నాయి.

విశాఖకు చెందిన పర్యావరణ వేత్తలు ఈ పరిస్థితిపై తాజాగా స్పందిస్తూ 'ఎండాకాలం విస్తరించిన పరిస్థితులు నెలకొన్నాయి.. అందుకే మిగతా 2లో..

విశాఖ నగరంలో ఎండలోనే సాగుతున్న ప్రయాణాలు

కోతకు గురైన సముద్రతీరం

పిపిఎం పెరిగితే ఊహించని అనర్థాలు

ఒక మిలియన్ గాలి భాగాలలో కార్బన్ డయాక్సైడ్ భాగాలు ఎన్ని ఉన్నాయో పార్ట్స్ పర్ మిలియన్ (పిపిఎం) చెబుతుంది. భూ తాపం పెరగడం వల్ల వచ్చే సీజన్స్ మారడం లేదు. వర్షాల్లేకుండానే ఉరుములు, మెరుపులు వంటివి సంభవించడం, ఒకే ఏరియాలో వేర్వేరు వాతావరణం నెలకొనడం, సీ లెవెల్స్ పెరిగిపోతుండడం వంటివి గ్లోబల్ వార్మింగ్‌కు తార్కాణాలు. అత్యధిక జనాభా, ఏసిల వాడకం వల్ల వేడి నానాటికీ పెరిగిపోతోంది. కార్బన్ డయాక్సైడ్ స్థాయి ప్రస్తుతం 465 పిపిఎం ఉంది. 2100 నాటికి 600 పిపిఎం దాటిపోతే ఈ భూమి మీద జీవరాసులు జీవించలేవు. ఉన్న ఫలంగా ఆరు బిలియన్ మొక్కలు అంతటా పెంచితే తప్ప ఈ పరిస్థితి నుంచి మార్పును ఆశించలేం.

ప్రొఫెసర్ భైరాగిరెడ్డి, ఎయు విశ్రాంత అధ్యాపకులు, పర్యావరణవేత్త

మాట్లాడుతున్న సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కుమార్

ఉక్కు పరిరక్షణ కోసం..
కేంద్రంపై రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడి పెంచాలి
సిఐటియు, పబ్లిక్ సెక్టార్ కో - ఆర్డినేషన్ కమిటీ డిమాండ్

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణను నిలిపివేసేలా కేంద్ర ప్రభుత్వంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రకటన చేయించాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్‌కెఎస్‌వి.కుమార్, పబ్లిక్ సెక్టార్ కో-ఆర్డినేషన్ కమిటీ కన్వీనర్ ఎస్.జ్యోతీశ్వరరావు, కో-కన్వీనర్ కె.కుమార్ మంగళం డిమాండ్ చేశారు. గురువారం జగదాంబ దరి సిఐటియు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ ఉక్కు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా రాష్ట్రంలోనూ, విశాఖలోనూ 1225 రోజులుగా కార్మికులు, ప్రజలు పెద్దఎత్తున పోరాడుతున్నారన్నారు. ప్లాంట్‌ను పరిరక్షిస్తామని చంద్రబాబు, పవన్ కల్యాణ్, విశాఖ ఎంపీ శ్రీభరత్, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావులు పలు సభల్లో తెలిపిన విషయాన్ని గుర్తుచేశారు. రాష్ట్రంలో అత్యధిక సీట్లతో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని, ఆ సర్కారు మద్దతుతో కేంద్రంలో ఎన్‌డిఎ ప్రభుత్వం నడుస్తోందని అన్నారు. ఈ నేపథ్యంలో తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణను చేయబోమని, ప్రభుత్వ రంగంలోనే కొనసాగిస్తామని కేంద్ర ప్రభుత్వంతో ప్రకటన చేయించాలని విజ్ఞప్తి చేశారు. ఇప్పటికే బిపిసిఎల్‌ను ప్రైవేటీకరణ చేయబోమని పెట్రోలియం శాఖ మంత్రి హరిదీప్‌పురి ప్రకటన మిగతా 2లో..

ఎయు విసిపై విచారణ చేపట్టాలి
▶ వార్త 7లో..

ఆరు నెలల్లో టిడ్కో గృహాలను అందిస్తాం : గంటా
▶ వార్త 3లో..

అరకొరగా పాఠ్యపుస్తకాలు
▶ వార్త 7లో..

యలమంచిలిలో నినాదాలు చేస్తున్న విద్యార్థులు

'నీట్' అవకతవకలపై
ఎస్ఎఫ్ఐ నిరసన

మళ్లీ నిర్వహించాలని డిమాండ్ వార్త 8లో..

నేటి నుంచి ప్రాచీన నాణాలు, స్టాంపులు, నోట్ల ప్రదర్శన

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : ప్రాచీన నాణాలు, స్టాంపులు, నోట్ల ప్రదర్శనను ఈ నెల 21 నుంచి 23 వరకు రామ్‌నగర్ లయన్స్ కమ్యూనిటీ సెంటర్‌లో విష్ణుపెక్స్-2024 పేరిట మూడు రోజులు పాటు నిర్వహిస్తున్నట్లు ది న్యూమిస్మాటిక్, ఫిలాటెలిక్ సొసైటీ ఆఫ్ విశాఖ ప్రెసిడెంట్ విసిహెచ్‌వి.రామ గుప్తా తెలిపారు. విజెఎఫ్ ప్రెస్ క్లబ్‌లో గురువారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ శుక్రవారం సాయంత్రం 5 గంటలకు జరిగే ప్రారంభ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా లయన్స్ క్లబ్ పూర్వ మల్టిపుల్ కౌన్సిల్ చైర్మన్ లయన్ డిఎస్ఎస్‌వి.వర్మ, గౌరవ అతిథిగా నాగార్జున యూనివర్సిటీ పూర్వ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వి.బాలమోహన్ దాస్ హాజరై 'రిలీజ్ ఆఫ్ మై స్టాంప్ ఆన్ 65 ఇయర్స్ ఎక్సలెన్స్ బై లయన్స్ క్లబ్ ఆఫ్ విశాఖపట్నం' ప్రత్యేక స్టాంపును విడుదల చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో విశాఖ లయన్స్ క్లబ్ 316 ఎ అధ్యక్షులు ఎంఎం.మహేష్, సెక్రటరీ వివి.నరసింహానాయుడు, విష్ణుపెక్స్-2024 ప్రాజెక్ట్ లైజన్ దుర్గాప్రసాద్ మిగతా 2లో..

అభిమానులకు అభివాదం చేస్తున్న హనీరోజ్

సినీ తారల సందడి

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : హీరోయిన్లు హనీ రోజ్, మానస చౌదరి గురువారం విశాఖలో సందడి చేశారు. బ్యూటీ సేవల్లో పేరుగాంచిన జై స్టూడియో నాలుగో బ్రాంచిని గురువారం ఉదయం సిరిపురంలోని విఐపి రోడ్డులో వీరిరువురూ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా హనీ రోజ్ మాట్లాడుతూ ప్రఖ్యాతిగాంచిన జై స్టూడియోను ప్రారంభించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఎంతో అధునాతనంగా.. అడ్వాన్స్ టెక్నాలజీతో కాస్మటాలజీ సేవలు ఇస్తున్నారని, కొత్త బ్రాంచి ప్రారంభ సందర్భంగా ఎన్నో ఆఫర్లు ప్రకటించారని తెలిపారు. తాను మిగతా 2లో..

మొదటి పేజీ తరువాయి..

నగరం మండుతోంది.. సముద్రం పొంగుతోంది

ఈ వేడి' అంటూ చెప్పడం ఆశ్చర్యం కలిగిస్తోంది. వర్షాకాలమైనా ఇదే స్థితి ఉంటుందని వారు చెబుతున్నారు. ప్రస్తుతం నగరంలోనైతే స్వచ్ఛమైన గాలి పీల్చుకోడానికి సైతం జనం ఆత్రంగా ఎదురు చూసే పరిస్థితులు దాపురించాయి. ఉత్తరాంధ్ర జిల్లాల్లో ముఖ్యంగా విజయనగరంలో 38 డిగ్రీలకు ఉష్ణోగ్రతలు వెళ్లిపోగా విశాఖ నగరంలో 35 నుంచి 36 డిగ్రీల మధ్య ఉష్ణోగ్రతలు ఉంటున్నాయి. దేశంలోని ఢిల్లీ నగరంలో జనం అతలాకుతలం అవుతున్న సంగతి తెలిసిందే. సుమారు 50 డిగ్రీలకు అక్కడ ఉష్ణోగ్రతలు పెరగడంతో జనం విలవిలలాడిపోతున్నారు. మానవ సమాజ మనుగడే కాకుండా యావత్ జీవరాసుల ఉనికికే 2100 నాటికి ప్రమాదం వాటిల్లనుందని పర్యావరణ వేత్తలు హెచ్చరిస్తున్నారు.

భూ తాపంతో ఉప్పొంగుతున్న సముద్రం

భూ తాపం పెరగడంతో ధ్రువ ప్రాంతాల్లో మంచు కరుగుతోంది. దీంతో సముద్రాల ఉపరితలం ఏటా సెంటీమీటరు మేర పెరగడంతో నీరు ఉప్పొంగుతోంది. సముద్ర మట్టాలు వేగంగా పెరిగిపోతున్నాయి. 2100 నాటికి ఐక్యరాజ్యసమితి నివేదిక ప్రకారం ఇప్పుడున్న 25 సెంటీమీటర్ల నుంచి 60 సెంటీమీటర్ల మేర సముద్ర మట్టాలు పైకి ఎగబాకే అవకాశాలున్నాయి. వాతావరణం ఇలా మారినందునే సీజన్స్ త్వరగా మారడం లేదని, ఎండాకాలం విస్తరణ కూడా ప్రస్తుతం కనిపిస్తోందని సర్వత్రా వెల్లడవుతోంది. ఏటా సెంటీమీటరు చొప్పున సముద్ర మట్టం పెరగడం అంటే మరో 70 ఏళ్లలో విశాఖను ఊహించగలమా ? అన్న ఆందోళనను పలువురు వ్యక్తపరుస్తున్నారు.

ఉక్కు పరిరక్షణ కోసం..
కేంద్రంపై రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడి పెంచాలి

చేశారన్నారు. కేంద్ర గనులు శాఖ మంత్రి కిషన్‌రెడ్డి క్యాపిట్‌మైన్స్ స్టీల్‌ప్లాంట్‌కి కేటాయించకుండా, స్టీల్‌ప్లాంట్ కూడా గనులు కోసం జరుగుతున్న వేలం పాటలో పాల్గొనవచ్చునని చేసిన ప్రకటన నీతి బాహ్యమైనదని అభివర్ణించారు. గాలి జనార్ధనరెడ్డి లాంటి వారికి మైన్స్ కేటాయించడం దుర్మార్గమన్నారు. విశాఖ స్టీల్‌ప్లాంట్ కేంద్ర ప్రభుత్వ సంస్థ అని, దేశంలో ఉన్న అన్ని స్టీల్‌ప్లాంట్స్‌కు సొంత గనులు ఉండగా విశాఖ స్టీల్‌ప్లాంట్‌కు మాత్రమే లేవని తెలిపారు. తక్షణమే సొంత గనులు కేటాయించాలని డిమాండ్ చేశారు. స్టీల్‌ప్లాంట్‌కు చీపురుపల్లి, కింతాడ, గర్భాంల్లో ఉన్న గనుల లీజ్‌ను తక్షణం పునరుద్ధరించాలన్నారు. ప్లాంట్ ఉత్పత్తికి అవసరమైన అన్ని ముడిసరుకులను సరఫరా చేయాలన్నారు. స్టీల్‌ప్లాంట్ నిర్మాణంలో భూములు కోల్పోయిన నిర్వాసితులకు ఇప్పటికీ 8,500 మందికి ఉపాధి కల్పించలేదన్నారు. తక్షణం వారందరికీ ఉపాధి కల్పించాలన్నారు. 2017లో జరిగిన నూతన వేతన ఒప్పందాన్ని స్టీల్‌ప్లాంట్ కార్మికులందరికీ వెంటనే వర్తింపచేయాలని కోరారు. విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియా (సెయిల్)లో విలీనం చేయాలన్నారు. స్టీల్‌ప్లాంట్‌ను యధాస్థితికి తీసుకువచ్చేందుకు రూ.5 వేల కోట్లును కేంద్ర ప్రభుత్వం గ్రాంట్‌గా ఇవ్వాలని డిమాండ్ చేశారు. స్టీల్‌ప్లాంట్ సిఎమ్‌డి అతుల్‌భట్ కార్మికులకు, ప్లాంట్‌కు నష్టం చేకూర్చే విధానాలను అవలంబిస్తున్నారని మండిపడ్డారు. తక్షణమే ఆయన్ని కేంద్ర ప్రభుత్వం రీ కాల్ చేయాలని డిమాండ్ చేశారు.

సినీ తారల సందడి

నటించిన సినిమా మలయాళం, తెలుగులో త్వరలో విడుదల కాబోతోందని, తెలుగులో కూడా చాలా అవకాశాలు వస్తున్నాయని తెలిపారు. జై స్టూడియో మేనేజింగ్ పార్టనర్ శ్రీకాంత్ మాట్లాడుతూ తాము ఇప్పటివరకు మూడు బ్రాంచ్‌లను ఏర్పాటు చేశామని, ఇది నాలుగో బ్రాంచి అని తెలిపారు. దీనిలో కాస్మటాలజీ, బ్రైడల్ మేకప్, హెయిర్, ఆయుర్వేద సేవలు ఇస్తున్నామని వెల్లడించారు. కార్యక్రమంలో జై స్టూడియో అధినేత జ్యోతి, రవి పాల్గొన్నారు.

నేటి నుంచి ప్రాచీన నాణాలు, స్టాంపులు, నోట్ల ప్రదర్శన

పాల్గొంటారని తెలిపారు. మూడు రోజులపాటు జరిగే ఈ కార్యక్రమానికి అందరూ ఆహ్వానితులేనని తెలిపారు. సొసైటీ కార్యదర్శి కె.కామేశ్వరరావు మాట్లాడుతూ ప్రాచీన నాణాలు, స్టాంపులు, నోట్ల ప్రదర్శన ద్వారా విద్యార్థుల్లో విజ్ఞానం పెంపొందించనున్నామన్నారు. విశాఖ, విజయనగరం, శ్రీకాకుళం, ఉభయ గోదావరి, కృష్ణా జిల్లాల నుంచి సుమారు 30 మంది మెంబర్లు, 15 మంది అసోసియేషన్ సభ్యులు పాల్గొంటారని తెలిపారు. ప్రదర్శనలో శాతవాహనులు, ఇక్ష్వాకులు, కుషానులు, చేరా, చోళ, పాండ్యరాజుల బంగారు, వెండి నాణాలు, స్వతంత్ర సంస్థాన రాజుల నాణాలు, ఇతర దేశాల్లో ప్రత్యేకంగా తయారు చేసిన బంగారు కరెన్సీ నోట్లు, స్టాంపులు, రిజర్వ్ బ్యాంక్ విడుదల చేసిన పది రూపాయల నుంచి వెయ్యి రూపాయల వరకూగల నాణాలు ఉంటాయన్నారు. దేశంలో బ్రిటిష్ వారి హయాంలో చలామణి అయిన దమ్మిడీ నుంచి రూపాయి వరకు బ్రిటిష్ నాణాలు, ఆస్ట్రేలియా దేశంలో ఒక కేజీ వెండితో తయారైన 30 డాలర్ల విలువ గల వెండి నాణం, 120 దేశాల్లో చలామణి అయిన నోట్లు, 1947 నుండి నేటి వరకు భారతదేశంలో చలామణి అయిన నాణాలు, ఫ్యాన్సీ నెంబర్ నోట్లు, భారతీయ తపాలా శాఖ ప్రత్యేకంగా వెండితో తయారుచేసి బంగారు పూత పూసిన ప్రత్యేక తపాలా బిళ్లలు, భారతీయ తపాలా బిళ్లలు.. ఇలా ఎన్నింటినో ప్రదర్శిస్తామని తెలిపారు. సమావేశంలో సొసైటీ ఉపాధ్యక్షులు వెంకటేశ్వర్లు, కోశాధికారి శ్రీనివాస్ పాల్గొన్నారు.

పోషకాహారానికి ప్రాధాన్యత ఇవ్వాలి

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : రోజూ తీసుకునే ఆహారంలో పోషకాలు కలిగిన పదార్థాలకు ప్రాధాన్యత ఇవ్వాలని మాక్స్ హెల్త్‌కేర్ రీజనల్ హెడ్ ఆఫ్ డైటెటిక్స్ రితికా సమద్దర్, న్యూట్రిషన్ అండ్ వెల్‌నెస్ కన్సల్టెంట్ షీలా కృష్ణస్వామి తెలిపారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా గురువారం ఉదయం బీచ్ రోడ్‌లో జరిగిన అవగాహన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ మెరుగైన శారీరక, మానసిక ఆధ్యాత్మిక ఆరోగ్యం కోసం యోగాను రోజువారీ జీవితంలో చేర్చడం ఎంత ముఖ్యమో పోషకాలు కలిగిన ఆహారం తీసుకోవడం కూడా అంతే ముఖ్యమన్నారు.

భూములు కోల్పోయిన వారికి న్యాయం చేయండి

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : జివిఎంసి ఆరో వార్డులో భూములు కోల్పోయిన రైతులకు ఇస్తామన్న ఇళ్లను వెంటనే ఇచ్చి న్యాయం చేయాలని సిపిఎం విశాఖ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఆర్‌కెఎస్‌వి.కుమార్ డిమాండ్ చేశారు. గురువారం పార్టీ మధురవాడ జోన్ నాయకులతో కలిసి కలెక్టరేట్‌కు వచ్చి, జాయింట్ కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ విశాఖ రూరల్ మండలం పరిధి జివిఎంసి ఆరో వార్డు కొమ్మాది, రేవళ్లపాలెం, బక్కన్నపాలెం గ్రామాల్లో పేద దళిత, వెనుకబడిన తరగతులకు చెందిన రైతులకు 1976లో సర్వే నెంబర్లు 96 నుంచి 101 వరకుగల సుమారు 86 ఎకరాలను ప్రభుత్వం ఒక్కొక్క కుటుంబానికి ఎకరా చొప్పున ఇచ్చిందన్నారు. ఆ రోజుల్లో రైతులు అప్పులు చేసి భూములను సాగు చేసుకున్నారన్నారు. సొంతంగా నూతులు, బావులు తవ్వుకున్నారని, ఆవులు, గేదెలతో పాటు కోళ్లఫారాలు నడుపుతూ ఉపాధి పొందారన్నారు. ఆ భూములను వారికి చెప్పకుండా, ఎటువంటి నష్ట పరిహారమూ ఇవ్వకుండా, ప్రత్యామ్నాయం చూపకుండా లాక్కుని జవహర్ నెహ్రూ నవోదయ, పోలీసుల శిక్షణా కేంద్రం, సెరీకల్చర్ కార్యాలయం, వికలాంగుల ఐటిఐ నిర్మించారన్నారు. ఒక్కొక్కటిగా ఈ సంస్థలు నిర్మిస్తున్న క్రమంలో తమకు నష్టపరిహారంగా నివాస గృహాల కోసం ఇంటి స్థలాలు ఇప్పించాలని అనేకసార్లు అధికారులు, కార్యాలయాల చుట్టూ బాధితులు తిరిగారని తెలిపారు. 2016లో ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఎన్‌టిఆర్ హుదూద్ ఇళ్లను ఆ భూముల్లోనే నిర్మించారన్నారు. అప్పుడు గుడెసెలు వేసుకుని ఇళ్ల స్థలాలు ఇవ్వాలని అనేక రూపాల్లో బాధితులు కార్యక్రమాలు నిర్వహించారన్నారు. ఆ క్రమంలో జిల్లా కలెక్టరు, ఎపి హౌసింగ్ పీడీ, తహశీల్దారు.. ఇలా అందరూ రైతుల కుటుంబాలకు నిర్మాణం చేస్తున్న ఎన్‌టిఆర్ హుదూద్ ఇళ్లను ఇస్తామని హామీ ఇచ్చారన్నారు. అయితే ఇప్పటివరకూ న్యాయం జరగలేదన్నారు. తాజాగా ఆ భూముల్లో నిర్మించిన హుదూద్ ఇళ్ల వద్దకు కొందరు వచ్చి వారిని ఆందోళనకు గురిచేస్తున్నారన్నారు. ఇది అన్యాయమన్నారు. తక్షణమే బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా నాయకులు ఎస్.పైడితల్లి, సిపిఎం మధురవాడ జోన్ కార్యదర్శి డి.అప్పలరాజు పాల్గొన్నారు.

జెసికి వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

రాయలసీమ కింగ్స్ 'తిప్పర మీసం' విడుదల

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : ఈ నెల 30 నుంచి ఆంధ్రా ప్రీమియర్ లీగ్ (ఎపిఎల్ - 2024) సీజన్ ప్రారంభం కానున్న నేపథ్యంలో బి.దశరథ్ రాంరెడ్డి యాజమాన్యంలోని డిఫెండింగ్ ఛాంపియన్ 'రాయలసీమ కింగ్స్' టీంకు చెందిన సాంగ్ 'తిప్పర మీసం'ను గురువారం ఉదయం విశాఖలో విడుదల చేశారు. ప్రముఖ ఆల్‌రౌండర్ గిరినాథ్ రెడ్డి నాయకత్వంతో పాటు అనుభవజ్ఞుడైన వివివి.అప్పారావు కోచ్‌గా ఉన్న ఆ జట్టు ఈ సీజన్‌లో పటిష్టంగా ఉన్నట్టు నిర్వాహకులు తెలిపారు. తెలుగు రాష్ట్రాల నుండి క్రీడా నైపుణ్యమున్న అండర్ - 23 స్టార్లతో జట్టు సమతూకంగా ఉందన్నారు. ఈ సందర్భంగా ఆర్‌కె స్పోర్ట్స్ లిమిటెడ్ సిఇఒ బి.నాగభూషణ్ రెడ్డి మాట్లాడుతూ 'తిప్పర మీసం'ని ఆవిష్కరించడం ఎంతో గర్వకారణంగా ఉందన్నారు. ప్రపంచవ్యాప్తంగా ప్రజలను ఏకం చేయగల అసాధారణ సామర్థ్యం సంగీతం, క్రీడలకే ఉన్నాయన్నారు. తాజా గీతాన్ని పవన్ కుమార్ స్వరపరచగా, సురేష్ బనిసెట్టి రచించారు. యువ ప్రతిభను ప్రోత్సహించే రాయలసీమ రాజుల ఆనవాయితీ, దృక్పథాన్ని ఈ గీతం ప్రతిబింబించేలా ఉంది.

కార్యక్రమంలో పాల్గొన్న అతిథులు, వైద్యులు

పలుచోట్ల రాజ యోగా శిక్షణ

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : నగరంలోని హెచ్‌బి కాలనీ, వన్‌టౌన్ బురుజు పేట, ఎంవిపి.కాలనీ సెక్టార్ 1 నేతాజీ పార్కు, మహారాణి పేట కలెక్టర్ ఆఫీసు డౌన్, శాంతిపురం, రైల్వే న్యూ కాలనీ వినాయక గుడి, గాజువాక బిసి రోడ్డు, అగనంపూడి, మల్కాపురం అంబేద్కర్ కాలనీ ప్రాంతాల్లో ఉన్న బ్రహ్మకుమారీస్ బ్రాంచీలలో ఉచిత రాజ యోగా శిక్షణ ఇవ్వనున్నట్లు ప్రజా పిత బ్రహ్మ కుమారీస్ సంస్థ హెచ్‌బి కాలనీ బ్రాంచ్ రాజ యోగధ్యానం టీచర్ బికె.రమ తెలిపారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం ఈ నెల 21న జరుగుతుందని ఆమె వెల్లడించారు. విజెఎఫ్ ప్రెస్‌క్లబ్‌లో గురువారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ రాజయోగాతో ఆరోగ్యం, మానసిక ప్రశాంతత చేకూరుతాయన్నారు. అనంతరం సీనియర్ పాత్రికేయులు ఆర్.నాగరాజు పట్నాయక్, ఆడారి కొండలరావు, చిట్టిబాబులను సత్కరించారు. మీడియా సమావేశంలో బాల వికాస్ ఫౌండేషన్ కార్యదర్శి నరవ ప్రకాశ రావు, బ్రాహ్మకుమారిస్ ప్రతినిధులు పాల్గొన్నారు.

కిమ్స్ ఐకాన్‌లో సిఒఇ ప్రారంభం

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : కిమ్స్ ఐకాన్ హాస్పిటల్‌లో పెద్ద వయసు వ్యక్తులకు వ్యాక్సినేషన్ కోసం ఏర్పాటు చేసిన సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ (సిఒఇ)ని ఆసుపత్రి ఎమ్‌డి డాక్టర్ సతీష్ కుమార్ పెతకంశెట్టి, ఫైజర్ వ్యాక్సిన్స్ డైరెక్టర్, మెడికల్ అఫైర్స్ డాక్టర్ సంతోష్ టౌర్ గురువారం నగరంలో ప్రారంభించారు. అనంతరం డాక్టర్ ఆర్‌వి.రవి కన్నబాబు (ఇంటర్నల్ మెడిసిన్) మీడియాతో మాట్లాడుతూ కిమ్స్-ఐకాన్ హాస్పిటల్ వ్యాధి నివారణ, టీకాలు వేయడంలో ముందంజలో ఉండటానికి కృషి చేస్తున్నామన్నారు.

కొత్త సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ స్థాపన రోగులకు మంచి సేవలందించనుందన్నారు. ఫైజర్ సహకారంతో చేపట్టిన ఈ కార్యక్రమం పెద్దల్లో వ్యాక్సినేషన్‌ను గణనీయంగా పెంచడానికి దోహద పడుతుందన్నారు. భవిష్యత్తులో మరిన్ని అధునాతన సేవలను అందించనున్నట్టు తెలిపారు. వాటిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఇడి డాక్టర్ టి.సాయి బలరామకృష్ణ, డైరెక్టర్ డాక్టర్ ఆర్.గోపాలరాజు, ఆర్‌సిఒఒ డాక్టర్ బాలాజీ గోలి, సిఒఒ జి.సుకేష్ రెడ్డి, పల్మనాలజిస్టులు డాక్టర్. కెఎస్.ఫణీంద్ర కుమార్, డాక్టర్ సిహెచ్.భరత్ పాల్గొన్నారు.

N THE COURT OF THE MOTOR ACCIDENTS CLAIMS TRIBUNAL (PRL. DISTRICT JUDGE) AT KOTHAGUDEM
MATOP No. 161 OF 2023

BETWEEN:
Yaragorla Narasimha Rao
...Claim Petitioner
AND
Natti Kishore Kumar and 2 others
.... Respondents

NOTICE

To ,
Rayevalassa Annapoorna, W/o.Suryan, age major, owner of Car No.AP 31-31-EJ 1986, R/o.H.No.37-10-53/1, Pattabhireddy Gardens, Visakhapatnam City, Urban, Andhra Pradesh,
is the **Respondent No.2 herein.**

Please take the notice that the above case is posted for your appearance on 05-07-2024 at about 10.30 AM. As such, you should appear in person or through an advocate, if fails is appear before the Hon'ble Court the matter will be decided ex-parte.

By order of the court.

IMMADI RAVI
Advocate for Petitioner
Date: 19-06-2024 **Kothagudem**
Kothagudem

IN THE HON'BLE COURT OF THE XII ADDL. DISTRICT JUDGE AT: VISAKHAPATNAM
O.S.264/2015

Between:
Gudimetla Ramachandra Reddy
...Plaintiff
And:
Baddi Gunamani & 4 others
...Defendants

SUMMONS

To,
D-2: Baddi Manjusri,
D/o. Baddi Venkata Ramana,
Hindu, aged about 35 years,
R/at D.No.58-10-22,
New Karasa, Marripalem,
Visakhapatnam.
D-5: The Matrusree Co-op.House Building Society,
Regd. No.B.1751,
Rep. by its Secretary,
Main Office located at Spring Road,
Visakhapatnam.

Please take summons that the above named plaintiff has instituted the above suit against the defendants for declaration of his title over the schedule property and for other reliefs and the same stands posted to **28-06-2024** for your (D2 and D5) appearance on that day at **10:30 A.M.** You should appear before the aforesaid Hon'ble Court either in person or through an Advocate without fail, else the matter will be determined in your absence, exparte.
(By Order of the Hon'ble Court)

N. SESHU KUMAR, Advocate
Visakhapatnam, Cell:9347379739

జోనల్ కార్యాలయానికి కార్పొరేట్ లుక్

- రూ.50 లక్షలతో మరమ్మతు పనులు
- విభాగాల వారీగా చాంబర్ల ఆధునికీకరణ
- అన్నింటికీ ఇంటర్నెట్ అనుసంధానం
- సరిపడా టాయిలెట్ల నిర్మాణం

చకచకా జోనల్ కార్యాలయ భవనం మరమ్మతు పనులు

ప్రజాశక్తి- భీమునిపట్నం : జివిఎంసి ఒకటో జోన్ కార్యాలయం సరి కొత్త హంగులతో ఒక విధంగా చెప్పాలంటే కార్పొరేట్ లుక్‌తో రూపుదిద్దుకోనుంది. జివిఎంసి నిధులు రూ.50 లక్షలతో కార్యాలయ భవనం మరమ్మతులు చురుగ్గా జరుగుతున్నాయి. కమిషనర్, సూపరింటెండెంట్, సిబ్బందికి, ఇంజినీరింగ్, టౌన్ ప్లానింగ్, ప్రజా ఆరోగ్యం, రెవెన్యూ, యుసిడి విభాగాల వారీ ఛాంబర్లను ఆధునీకరించనున్నారు. జివిఎంసికి అనుగుణంగా సదుపాయాలు సమకూర్చుతున్నారు. అన్ని విభాగాలకు ఇంటర్నెట్‌తో అనుసంధానం చేస్తున్నారు. ప్రజల సౌకర్యార్థం అందుకు అనుగుణంగా 'సౌకర్యం' కౌంటర్‌ను ఏర్పాటు చేస్తున్నారు. గతంలో ఆస్తి పన్ను, నీటి ఛార్జీలు ఇతరత్రా పన్నుల మొత్తం చెల్లించేందుకు వచ్చే వారు సౌకర్యం కౌంటర్ వద్ద నిల్చునే పరిస్థితి ఉండేది. ఇప్పుడేమో కౌంటర్ వద్ద కుర్చీలు ఏర్పాటు చేస్తున్నారు. సరిపడా టాయిలెట్లు నిర్మాణం జరుగుతుంది. గతంలో మునిసిపాలిటీగా ఉన్నప్పుడు అప్పటి అవసరాలు, సిబ్బందికి అనుగుణంగా సదుపాయాలు ఉండేవి. జివిఎంసిలో విలీనం అయినప్పటికీ, అదే భవనంలో చాలీచాలని సదుపాయాల నడుమ ఉద్యోగులు, సిబ్బంది విధులు నిర్వహించే వారు. ప్రస్తుతం కార్యాలయ భవనం ఆధునీకరణకు నోచుకోవడంతో అటు ఉద్యోగులు, ఇటు కార్యాలయానికి వచ్చే ప్రజలకు సరి పడా సదుపాయాలతో ఆకర్షణీయంగా మారనుంది.

జోరుగా పెందుర్తి జోనల్ కార్యాలయం సుందరీకరణ

జెడ్‌సి కార్యాలయంలో మరమ్మతు పనులు

ప్రజాశక్తి- పెందుర్తి : జివిఎంసి ఎనిమిదో జోనల్ కార్యాలయం సుందరీకరణ పనులు చురుగ్గా సాగుతున్నాయి. 94వ వార్డు వేపగుంటలో ఉన్న ఈ కార్యాలయాన్ని రూ.50లక్షలతో మరమ్మతులు, సుందరీకరణ పనులు చేపడుతున్నారు. వారంరోజులుగా ముమ్మరంగా పనులు చేపడుతున్నారు. జోనల్ కార్యాలయానికి ఆధునిక హంగులు దిద్దుతూ ఆధునీకరించే పనులు నేపథ్యంలో కార్యాలయానికి వివిధ పనులపై వచ్చేవారికి ఇబ్బందులు తప్పడం లేదని పలువురు అసహనం వ్యక్తం చేస్తున్నారు. పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కోరుతున్నారు. మరోవైపు జోన్ పరిధిలోని వార్డుల్లో ప్రజలు మౌలిక సదుపాయాల కల్పన, సమస్యలపై ఇబ్బందులు పడుతున్నా అంతగా స్పందించని జివిఎంసి యంత్రాంగం, తమ కార్యాలయానికి హంగులు దిద్దుకోవడంపై పెదవి విరిచేవాళ్లు కూడా ఉండడం విశేషం.

నేరాలు ఘోరాలు

హోటల్ నెబో స్యూట్స్‌పై పోలీసుల దాడి

వ్యభిచారం చేస్తూ పట్టుబడిన యువతీయువకులు

ప్రజాశక్తి - ఆరిలోవ : హోటల్ నెబో స్యూట్స్‌పై పోలీసులు దాడి చేశారు. హోటల్ గదిలో వ్యభిచారం చేస్తున్న యువతీ యువకులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఆరిలోవ ఎస్ఐ కృష్ణ కథనం ప్రకారం... పెదగదిలి కూడలి సమీపంలోని హోటల్ నెబో స్యూట్స్‌లోని ఒక గదిలో యువతీయువకులు అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నట్టు సమాచారం రావడంతో రాత్రి దాడి చేసినట్టు తెలిపారు. అక్కడ వ్యభిచారం జరుగుతున్నట్టు గుర్తించిన పోలీసులు యువతీయువకులను అదుపులోకి తీసుకొని, కేసు నమోదు చేశారు. ఆరిలోవ పరిసర ప్రాంతాల్లో నివాసాల మధ్యనే హోటల్స్ ఎక్కువగా ఉన్నాయి. ఇటువంటి అసాంఘిక కార్యకలాపాలకే వీటినెక్కువగా వినియోగిస్తున్నట్టు సమాచారం. ఇటీవల ఆదర్శనగర్‌లోని ఒక హోటల్‌లో విదేశీ యువతులతో వ్యభిచారం నిర్వహిస్తుండగా పట్టుబడిన సంగతి తెలిసిందే. నివాసాల మధ్యనే ఇటువంటి అసాంఘిక కార్యకలాపాలు జరగడంతో స్థానికులు ఆందోళన చెందుతున్నారు.

బస్సులు, ఆటోలపై కేసులు

ప్రజాశక్తి -ఆనందపురం: నిబంధనలను ఉల్లంఘించిన 2 స్కూలు బస్సులు, 2 స్కూలు ఆటోలపై కేసులు, ఒక ఆటో సీజ్ చేసినట్లు ఆర్‌టిఎ అధికారులు తెలిపారు. గురువారం ప్రత్యేక బృందాలను ఏర్పాటుచేసి బోయపాలెం, సింహాచలం, కొమ్మాది తదితర ప్రాంతాలలో స్కూలు, కాలేజీ బస్సులపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. ఈ నెల 13వ తేదీ నుంచి గురువారం వరకు 27 కేసుల నమోదు చేసినట్లు తెలిపారు. ఈ తనిఖీల్లో మోటారు వాహన తనిఖీ అధికార్లు కె.ప్రవీణ్‌కుమార్, ఎస్.గణేష్‌రెడ్డి, మన్మోహన్, మాధవి, రాజారావు, సుమన్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులతో మాట్లాడుతున్న సిఐ గోవిందరావు

చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి

ప్రజాశక్తి - యంత్రాంగం

ఆరిలోవ : విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండి, క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించాలని ఆరిలోవ సిఐ జి.గోవిందరావు సూచించారు. నగర సిపి ఆదేశాల మేరకు గురువారం ఆరిలోవలోని భారతి ఇంగ్లీషు మీడియం స్కూల్లో విద్యార్థులకు మాదక ద్రవ్యాల వాడకం- వాటి పర్యవసానాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ, విద్యార్థులు కేవలం ఆటలు, విద్యాభ్యాసంపై దృష్టి పెట్టాలని తెలిపారు. డ్రగ్స్ కల్చర్ చాలా వరకు పెరిగిందని, అటువంటి వాటికి విద్యార్థులు దూరంగా ఉండాలని చెప్పారు. విద్యార్థులు సెల్ ఫోన్ వాడకం తగ్గించి చదువుపై దృష్టి పెట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

డ్రగ్స్, గంజాయి నిర్మూలనపై అవగాహన

సింహాచలం : యువతపై ప్రభావం చూపిస్తున్న డ్రగ్స్, గంజాయి నిర్మూలనకు సింహాచలం గోశాల సమీపంలోని కే కన్వెన్షన్ కల్యాణ మండపంలో గురువారం అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథిగా డిసిపి సత్తిబాబు హాజరై మాట్లాడారు. సచివాలయంలో ఉండే మహిళా పోలీసులు గ్రామంలో ప్రతి విషయాన్నీ క్షుణ్ణంగా గమనించాలన్నారు. ప్రజలతో స్నేహపూర్వకంగా ఉంటూ మంచి చెడులను గమనించి ఉన్నతాధికారులకు తెలియజేయాలని చెప్పారు. స్కూళ్లు, కాలేజీలు వద్ద విద్యార్థులతో కలిసిపోయి సమస్యలు తెలుసుకోవాలని సూచించారు. దుకాణాలు, మరికొన్ని ప్రదేశాల్లో డ్రగ్స్, గంజాయికి కోడ్ పెట్టుకుని అమ్మకాలు సాగిస్తున్నారని, వాటిని పరిశీలించాలని చెప్పారు. ఏసీపీ అన్నెపు నరసింహమూర్తి మాట్లాడుతూ, డ్రగ్స్, గంజాయి నిర్మూలనకు చర్యలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో గోపాలపట్నం సిఐ సురేష్, ఎయిర్‌పోర్టు, పెందుర్తి సిఐలు, గోపాలపట్నం ఎస్ఐలు రామకృష్ణ, అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

భక్తులకు అన్నప్రసాదాలను వడ్డిస్తున్న వెలగపూడి

ఘనంగా సాయిబాబా ఆలయ వార్షికోత్సవం

ప్రజాశక్తి - ఆరిలోవ : ఆరిలోవ కాలనీ శ్రీలీలా సుందరయ్యనగర్‌లో సాయిబాబా ఆలయం 14వ వార్షికోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు తూర్పు నియోజకవర్గం ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు ముఖ్యఅతిథిగా హాజరై బాబాను దర్శించుకున్నారు. ఎమ్మెల్యేను ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా సత్కరించారు. అనంతరం అన్నసమారాధనలో పాల్గొని భక్తులకు అన్న ప్రసాదాలను వడ్డించారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ ఒమ్మి సన్యాసిరావు, శ్రీలీలా సుందరయ్యనగర్ అధ్యక్షులు ఏడువాక సన్యాసిరావు, టిడిపి నాయకులు మద్దిల రాజశేఖర్, గాడి సత్యం, కొత్తల గోపాల్, పోతిన భరత్, ముగడ రాజారావు, ఆలయ కమిటీ సభ్యులు పూడి శ్రీను, కర్రి కృష్ణ, బండారు శంకరరావు, గోపి, పందరి నర్సింగ్, అవతారం తదితరులు పాల్గొన్నారు.

భూమి ఇప్పించాలని ఫిర్యాదు

ప్రజాశక్తి -పద్మనాభం : మండలంలోని బుడ్డివలస గ్రామంలో సర్వే నెంబర్ 35/25లో మూడున్నర సెంట్లు భూమిని తనకు దక్కకుండా గ్రామానికి చెందిన కొంతమంది వీఆర్వో సహ ఏడాది కాలంగా ఇబ్బంది పెడుతున్నారని మానవ హక్కుల సంఘానికి ఫిర్యాదు చేసినట్లు అదే గ్రామానికి చెందిన బోని అప్పలరాజు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. తన భూమికి, కుటుంబానికి న్యాయం చేయాలని కోరుతూ ఫిర్యాదుచేసినట్లు పేర్కొన్నారు.

ఆరు నెలల్లో టిడ్కో గృహాలను అందిస్తాం : గంటా

మీడియాతో మాట్లాడుతున్న గంటా శ్రీనివాసరావు

ప్రజాశక్తి -పిఎం పాలెం : టిడ్కో గృహాలను ఆరు నెలల కాలంలో పూర్తిచేసి లబ్ధిదారులకు అందిస్తామని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు చెప్పారు. జివిఎంసి ఆరో వార్డు పరిధి బక్కన్నపాలెం సమీపంలో నిర్మాణ దశలో ఉన్న ఏపీ టిడ్కో గృహాలను గురువారం ఆయన సందర్శించారు. భీమిలి ఎమ్మెల్యేగా గెలుపొంది మొదటి సారిగా వార్డులో అడుగుపెడుతున్న ఆయనకు తెలుగు యువత ఉపాధ్యక్షులు, కెవిఆర్ క్యాటరింగ్ అధినేత గరె గురునాథ్ ఆధ్వర్యాన క్రికెట్ స్టేడియం నుంచి బైక్ ర్యాలీతో ఘన స్వాగతం పలికారు. టిడ్కో గృహాలను అధికారులతో కలిసి ఎమ్మెల్యే సందర్శించారు. అనంతరం ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో గంటా శ్రీనివాసరావు మాట్లాడుతూ, 2014-19లో ఏపీలో లక్ష టిడ్కో గృహాలకు చంద్రబాబు శ్రీకారం చుట్టారని తెలిపారు. భీమిలి నియోజకవర్గంలో 3360 ఇళ్లనిర్మించినట్లు చెప్పారు. 2019లో ప్రభుత్వం మారడం, జగన్ ముఖ్యమంత్రి అయ్యాక ఆ ఇళ్లను పూర్తిగా నిర్వీర్యం చేశారన్నారు. ప్రస్తుతం ముఖ్యమంత్రి చంద్రబాబు హయంలో ఆ ఇళ్లను లబ్ధిదారులకు ఇవ్వాలని నిర్ణయించామన్నారు. హుదూద్ ఇళ్లు, సినీ రంగ ప్రముఖులు నిర్మించిన ఇళ్లను నిజమైన లబ్ధిదారులకు అందజేస్తామని తెలిపారు. ఉత్తర నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా ఓడిపోయిన వ్యక్తి ఇక్కడ ఇల్లు ఇచ్చారని కొంతమంది వచ్చారని చెప్పారు. ఎవరైతే అన్యాయంగా వచ్చారో వాళ్లపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని గంటా శ్రీనివాసరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోరాడ రాజబాబు, శాఖరి శ్రీను, పిల్లా వెంకట రావు, మొల్లి లక్ష్మణరావు, వాండ్రాసి అప్పలరాజు, మన్యాల సొంబాబు, పోతిన రఘు, దాసరి శ్రీనివాస్, పోతిన అనురాధ, సంతోష్ నాయుడు, రెడ్డి సత్యనారాయణ, బోయి వెంకటరావు, బోయి రమాదేవి, నాగోతి వెంకట అప్పారావు, హౌసింగ్ అధికారులు, జివిఎంసి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆనందపురంలో శ్రీరామ్ ఆటోమాల్ ప్రారంభం

శ్రీరామ్ ఆటోమాల్ ప్రారంభంలో సంస్థ ప్రతినిధులు

ప్రజాశక్తి-ఆనందపురం : ఆనందపురం మండలం, దుక్కవానిపాలెం చెక్ పోస్ట్ సమీపంలో గురువారం శ్రీరామ్ ఆటో మాల్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీరామ్ ఆటోమాల్ ఇండియా లిమిటెడ్ సంస్థ డైరెక్టర్, సీఈవో సమీర్ మల్హోత్రా మాట్లాడుతూ, కస్టమర్లకు మెరుగైన సేవలు అందించడానికి సంస్థ ఎప్పుడూ ముందుంటుందని తెలిపారు. మెరుగైన కస్టమర్ యాక్సెస్ కోసం స్టేట్ ఆఫ్ ది హార్ట్ ఫైజాగ్ రీ లోకేషన్లో ఉనికిని బలపరచడం కోసం ఏర్పాటు చేశామని చెప్పారు. 13 సంవత్సరాలుగా కస్టమర్లకు మెరుగైన సేవలు అందిస్తున్నామన్నారు. భారీ, వాణిజ్య వాహనాలు, కార్లు, ద్విచక్ర వాహనాలు అందరికీ అందుబాటులో ఉండేలా ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. తక్కువ వడ్డీకి ఫైనాన్స్ చేసి అన్ని సౌకర్యాలు కల్పిస్తూ సేవలను అందించే ఉద్దేశంతో 120కి పైగా బ్రాంచ్‌లను ఏర్పాటు చేశామన్నారు. ప్రస్తుతం నెలకు 20 వేలు వాహనాలను సేల్ చేస్తున్నామని, పార్కింగ్ సౌకర్యం, ఫైనాన్స్, డాక్యుమెంట్స్, ఫాస్ట్ ట్రాక్ 24 గంటలు అందుబాటులో ఉంటుందని తెలిపారు. అనంతరం యార్డ్ సమీపంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో శ్రీరామ్ ఆటో మాల్ జోనల్ బిజినెస్ హెడ్ రాజశేఖర్, స్టేట్ బిజినెస్ హెడ్ తిమ్మరాజు, శ్రీరామ ఫైనాన్స్ స్టేట్ కలెక్షన్ హెడ్ రమణరాజు, రీజనల్ బిజినెస్ హెడ్స్ బాబు, వెంకటరమణ పాల్గొన్నారు.

మురుగు గెడ్డ పక్కనే చేపల అమ్మకాలు

- అవస్థలు పడుతున్న వ్యాపారులు, వినియోగదారులు
- పట్టని అధికారులు

ప్రజాశక్తి -గాజువాక : బిహెచ్‌పివి ఎదురుగా మురుగు నీరు ప్రవహించే గెడ్డ ప్రాంతంలోనే చేపల మార్కెట్ కొనసాగుతోంది. ఈ మురుగునీటి దుర్వాసనతో విక్రయదారులతోపాటు, వినియోగదారులు కూడా అవస్థలు పడుతున్నారు. బిహెచ్‌పివి చేపల మార్కెట్ గెడ్డను అభివృద్ధి చేయాలని ఎన్నో సంవత్సరాలుగా వ్యాపారస్తులు, స్థానికులు కోరుతున్నప్పటికీ పాలకులు, జివిఎంసి అధికారులు పట్టించుకోవడం లేదు. వాస్తవానికి ఈ చేపల మార్కెట్ 2009వ సంవత్సరం వరకు బిహెచ్‌పివి గేట్ సమీపంలో ఉండేది. బిహెచ్‌పివి పరిశ్రమ భెల్‌లో విలీనమైన తర్వాత ఇక్కడ మార్కెట్ వద్దని భెల్ ఉన్నతాధికారులు నోటీసులు జారీ చేశారు. దీనిపై అప్పట్లో సిపిఎం పోరాటం చేసింది. చేపల వ్యాపారులకు ఉపాధి పోకుండా పర్మినెంట్‌గా రాంనగర్ దగ్గర ఉన్న గెడ్డ స్థలంలో చేపల మార్కెట్‌కు అనుకూలంగా 15 షాపులు నిర్మించారు. ఏడాది తర్వాత గెడ్డ పైభాగంలో మీద స్లాబ్ వేసి పర్మినెంట్ షాపులో నిర్మిస్తామని అప్పట్లో హామీ ఇచ్చారు. నేటికీ 15 సంవత్సరాలు గడుస్తున్నా ఆ హామీని నెరవేర్చలేదు. దుర్వాసన మధ్య మత్స్యకారులు చేపలను అమ్ముకుంటున్నారు. కొనుగోలుదారులు కూడా అదే దుర్వాసన మధ్య చేపలు, మటన్ కొనుగోలు చేయాల్సి వస్తోంది. బాగా వర్షాలు పడితే నీరు ఎక్కువగా ప్రవహిస్తుంది. ఆ రోజు వ్యాపారం సాగడం లేదని వ్యాపారస్తులు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పర్మినెంట్ షాపులు నిర్మించాలని చేపల వ్యాపారులు కోరుతున్నారు.

మురుగు కాలువ పక్కనే చేపలు, మటన్ అమ్మకాలు చేస్తున్న వర్తకులు

షీలానగర్ బ్యాంకు శాఖను ప్రారంభిస్తున్న ఆంజనేయులు

సమాజంలో సహకార బ్యాంకుల పాత్ర కీలకం

ప్రజాశక్తి -గాజువాక : సమాజంలో సహకార బ్యాంకుల పాత్ర కీలకమని పెందుర్తి మాజీ ఎమ్మెల్యే మానం ఆంజనేయులు అన్నారు. విశాఖపట్నం కో-ఆపరేటివ్ బ్యాంక్ 51వ బ్రాంచ్‌ను షీలానగర్‌లో గురువారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సభ్యుల మన్ననలు పొందుతూ బ్యాంక్ అభివృద్ధి చెందిందన్నారు. విశాఖపట్నం కో-ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ చలసాని రాఘవేంద్రరావు మాట్లాడుతూ, తమ బ్యాంక్ 110వ వసంతంలోకి అడుగు పెడుతుందన్నారు. విశాఖపట్నం కో-ఆపరేటివ్ బ్యాంక్ రూ.4148.30 కోట్ల డిపాజిట్లతో 87.79 కోట్ల లాభాలతో నడుస్తుందని తెలిపారు. సభ్యులకు మెరుగైన సేవలందిస్తూ దేశంలోనే ప్రముఖ సహకార బ్యాంకుగా రాణిస్తోందని చెప్పారు. ఆర్‌బిఐ అనుమతులతో నూతన శాఖలను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో విశాఖ డెయిరీ చైర్మన్ ఆడారి ఆనంద్‌కుమార్, బ్యాంక్ డైరెక్టర్లు ఎజె.స్టాలిన్, జెవి.సత్యనారాయణమూర్తి, జి.జనార్ధనరావు, రామచంద్రరాజు, రామకృష్ణ, కృష్ణమోహన్, కామరాజు, కాకి భవాని, ఉప్పలపాటి పార్వతీదేవి, సిఇఒ నరసింహమూర్తి, జోనల్ మేనేజర్ గణేష్, బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.

నాటికను ప్రదర్శిస్తున్న బాలాజీబాబు జాతర బృందం

బాలల హక్కులు - చట్టాలపై నాటిక ప్రదర్శన

ప్రజాశక్తి-పెందుర్తి : జివిఎంసి 92వ వార్డు పరిధి బంటా కాలనీ కమ్యూనిటీ హాల్‌లో బాలాజీ బాబు జాతర బృందం ఆధ్వర్యాన బాలల హక్కులు- చట్టాలపై గురువారం నాటిక ప్రదర్శించారు. బాల్యవివాహాల వల్ల నష్టాలను వివరించారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్‌వైజర్ ఎం.లక్ష్మీదేవి మాట్లాడుతూ, బాలింతలు, గర్భిణులు తీసుకొచ్చిన పౌష్టికాహారం, ఐసిడిఎస్ సరఫరా చేస్తున్న పౌష్టికాహారం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌డి.సోమలక్ష్మి, ఎంఎస్‌కె.శిరీష, ఎడబ్ల్యుడబ్ల్యు టీచర్ మారుతి పాల్గొన్నారు.

హోం మంత్రిని కలిసిన శ్రీను

ప్రజాశక్తి- పద్మనాభం : మండలంలోని పొట్నూరు గ్రామానికి చెందిన అంబేద్కర్ కాలనీ వాసి జలగడుగుల శ్రీను గురువారం హోం మంత్రి వంగలపూడి అనితను ఆమె నివాసంలో కలిసి అభినందనలు తెలిపారు. పద్మనాభం మండలంలో భూ సమస్యలపై మాట్లాడినట్లు ఆయన పేర్కొన్నారు.


హోం మంత్రిని కలిసిన జలగడుగుల శ్రీను

'ఉక్కు' పరిరక్షణకు తీర్మానించాలి

దీక్షలో కూర్చున్న ఎన్.రామారావు, ఆదినారాయణ తదితరులు

ప్రజాశక్తి,-ఉక్కునగరం: రాష్ట్ర మొట్టమొదటి క్యాబినెట్ సమావేశంలో పోలవరం ప్రాజెక్టు, అమరావతి నిర్మాణం పాటు విశాఖ ఉక్కు పరిరక్షణ, ప్రభుత్వ రంగంలో కొనసాగింపు, సెయిల్‌లో విలీనం, వర్కింగ్ క్యాపిటల్‌కు ఆర్థిక పరిపుష్టి కల్పనపై చర్చించి కేంద్ర ప్రభుత్వానికి తీర్మానాన్ని పంపించాలని విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ నాయకులు విజ్ఞప్తి చేశారు. స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణను వ్యతిరేకిస్తూ కూర్మన్నపాలెంలో పోరాట కమిటీ ఆధ్వర్యాన చేపట్టిన రిలే నిరాహారదీక్షలు గురువారం నాటికి 1225వ రోజుకు చేరుకున్నాయి. ఈ నిరాహార దీక్షలో ప్లాంట్ ఎస్ఎంఎస్ -1 కార్మికులు కూర్చున్నారు. ధర్నానుద్దేశించి పోరాట కమిటీ నాయకులు శ్రీనివాసరావు, డి.ఆదినారాయణ, నీరుకొండ రామచంద్రరావు, జె.అయోధ్యరాం, డేవిడ్, ఎన్.రామారావు మాట్లాడుతూ, దేశంలోనే సముద్రతీరంలో ఉన్న భారీ ఉక్కు పరిశ్రమ, దక్షిణ భారతదేశంలో ఇంటిగ్రేటెడ్ మెటలర్జికల్ 7.3 మిలియన్ టన్నుల సామర్థ్యంతో లాభంలో నడుస్తూ అనతి కాలంలోనే 10.5 ఎమ్‌టి సామర్థ్యానికి ప్రణాళికతో ముందుకెళుతున్న తరుణంలో కేంద్ర ప్రభుత్వం రెండు మిలియన్ టన్నుల స్థాయికి దిగజార్చి రూ.4వేల కోట్ల నష్టాల వైపుకు నెట్టిందని ఆవేదన వ్యక్తంచేశారు. నవరత్న హోదా కూడా ప్రశ్నార్థకం కానుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రమణమూర్తి, సుబ్బయ్య, చంద్రమౌళి, బాపూజీ, డిసిహెచ్, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

హంతకునికి యావజ్జీవ కారాగార శిక్ష

ప్రజాశక్తి-లీగల్ : క్షణికావేశంతో ఒకరి హత్యకు కారణమైన ఆసామికి యావజ్జీవ కారాగార శిక్ష విధిస్తూ నాలుగో అదనపు జిల్లా జడ్జి కోర్టు న్యాయమూర్తి ఎం నాగేశ్వరరావు గురువారం తీర్పు చెప్పారు. శిక్షతో పాటు వెయ్యి రూపాయల జరిమానా విధించారు. జరిమానా చెల్లించిన పక్షంలో రెండు నెలల సాధారణ జైలు శిక్ష అనుభవించాలని తీర్పులో పేర్కొన్నారు. కేసులో ప్రాసిక్యూటర్‌గా బాధితుల తరపున వాదనలు వినిపించిన మహమ్మద్ ఆలీ ఇచ్చిన వివరాలు ఇలా ఉన్నాయి... పెదబయలు మండలం గిన్నెలకోట పంచాయతీ లందుల గ్రామానికి చెందిన నిందితుడు ఎంద్రపల్లి సంజీవరావు (27) అదే గ్రామానికి చెందిన లతంగి గణపతి (21)తో 2016 డిసెంబర్ 20వ తేదీన పొలంలో నీరు విషయమై గొడవ పడ్డారు. ఇంటికి వచ్చిన పిదప ఆ గొడవ కాస్త పెద్దదై ఆవేశంతో పదునైన కత్తితో గణపతి మెడపై సంజీవరావు నరికాడు. అక్కడికక్కడే గణపతి మరణించాడు. మృతుని భార్య ఫిర్యాదు మేరకు పెదబయలు పోలీసులు కేసు నమోదు చేశారు. పాడేరు అప్పటి సిఐ కె.అప్పలనాయుడు దర్యాప్తు చేసి నేరాభియోగపత్రం కోర్టులో దాఖలు చేశారు. సాక్షులను విచారించిన పిదప నిందితునిపై హత్యా నేరం రుజువైనందున పైవిధంగా న్యాయమూర్తి తీర్పు చెప్పారు.

పలుచోట్ల స్టూడెంట్ కిట్లు పంపిణీ

ప్రజాశక్తి -యంత్రాంగం

భీమునిపట్నం : జివిఎంసి, మండల పరిధిలో గల పలు ప్రభుత్వ పాఠశాలల్లో గురువారం విద్యార్థులకు స్టూడెంట్ కిట్లు పంపిణీ చేశారు. జివిఎంసి మూడో వార్డు ఎంఎఫ్‌సియుపి పాఠశాలలో, పిఎస్ఎం ఉన్నత పాఠశాలలో కార్పొరేటర్ గంటా అప్పల కొండ చేతుల మీదుగా స్టూడెంట్ కిట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు, టిడిపి నాయకులు కాసరపు నాగరాజు, మారోజు సంజీవ్ కుమార్, కొక్కిరి అప్పన్న, కాసరపు ఎల్లాజీ తదితరులు పాల్గొన్నారు

భీమిలి మండలం అమనాం జెడ్పీ హైస్కూల్‌లో స్టూడెంట్ కిట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం, ఉపాధ్యాయులు, మాజీ సర్పంచ్, మాజీ ఎంపిటిసి, టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షులు చుక్క ఆదిరెడ్డి, పలువురు టిడిపి, జనసేన నాయకులు పాల్గొన్నారు.

మధురవాడ : ఎండాడ, రుషికొండ పాఠశాలల్లో విద్యార్థులు స్టూడెంట్ కిట్స్‌ను పంపిణీచేశారు. ఈ కార్యక్రమాల్లో కూటమి నాయకులు శాఖరి శ్రీనివాస్, చెట్టుపల్లి గోపి, నాగరాజు, ఎ.రాంబాబు, సరిపిల్లి శ్రీను, సీరం ధనరత్నం, శివాజీ, లక్ష్మణ్, గణేష్, మంగాదేవి, దొరబాబు తదితరులు పాల్గొన్నారు.

ఎల్‌జి నూతన ఉత్పత్తుల ఆవిష్కరణ

టీవీని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే గణబాబు

ప్రజాశక్తి-సీతమ్మధార : ప్రముఖ ఎలక్ట్రానిక్స్ సంస్థ ఎల్‌జి ఎలక్ట్రానిక్స్ నూతన ఉత్పత్తులైన ఎల్‌జి ఓల్డ్ సి4, ఎల్‌జి నేడ్90 నూతన మోడళ్లను పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే గనబాబు చేతుల మీదుగా ఆవిష్కరించారు. ద్వారకానగర్‌లోని సోనీ విజన్ సెంటర్‌లో జరిగిన కార్యక్రమంలో సంస్థ రీజినల్ బిజినెస్ హెడ్ కృష్ణాజీ మాట్లాడుతూ తమ ఉత్పత్తి టీవీ రంగంలోనే సరికొత్త విప్లవాత్మక మార్పులను తీసుకొస్తుందన్నారు. ఈటీవీ ఎఐ ఆధారితంగా పనిచేస్తున్న వినియోగదారులకు ఆడియో, వీడియో విభాగాల్లో సరికొత్త అనుభూతిని అందజేస్తుందని తెలిపారు. దీనిలోని వెబ్ ఓఎస్ సాఫ్ట్‌వేర్ ప్రతి ఐదేళ్లకు అప్రూవ్డ్ అవుతూనే సరికొత్త టెక్నాలజీ మార్పులను వినియోగదారులకు అందుబాటులో ఉంచుతుందని తెలిపారు. ఈ లీడ్ 42 నుంచి 97 అంగుళాల వివిధ రకాల సైజుల్లో లభ్యమవుతుందని చెప్పారు. సాంకేతిక సమీకరణ, వినియోగదారుల అవసరాలకు అనుగుణంగా రూపొందించడంతో దీని ధర రూ.1,19,000 నుంచి రూ.20,49,990 వరకు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ బ్రాంచ్ మేనేజర్ యుగంధర్, ఎల్‌జి సోనీ విజన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

'శారదా పీఠంపై సిబిఐ, ఈడీ విచారణ జరిపించాలి'

ప్రజాశక్తి-సీతమ్మధార : వెయ్యి కోట్ల ఆస్తులతో వ్యాపార సంస్థగా మారిన విశాఖ శారదాపీఠంపై సిబిఐ, ఈడీ విచారణ జరిపించాలని జనసేన కార్పొరేటర్ పీతల మూర్తియాదవ్ డిమాండ్‌చేశారు. విశాఖ పౌర గ్రంథాలయంలో గురువారం ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఆంధ్రా, తెలంగాణాల్లో తప్పుడు హామీలతో జగన్, కెసిఆర్ ప్రభుత్వాల నుంచి తీసుకొన్న రూ.ఐదు వందల కోట్ల విలువ చేసే భూములను ప్రభుత్వాలు స్వాధీన పరుచుకోవాలన్నారు. అపరిమిత ఫిక్సడ్ డిపాజిట్లు, కేజీల బంగారు నిల్వలను స్వాధీనపర్చుకొని విచారణ జరిపించాలని కోరారు.

విశాఖలో పండుగాడి పేరుతో బ్లాక్‌లో సినిమా టికెట్లు అమ్మిన వ్యక్తి శారదా పీఠాధిపతి ఎలా అయ్యాడో తేల్చాలన్నారు. స్వామి బయటకు కదలాలంటే ప్రత్యేక విమానం, బయటకు రావాలంటే భారీ సెక్యూరిటీ, మంత్రుల కంటే ఎక్కువగా ప్రోటోకాల్ బుగ్గ కార్లు స్వామిజీకి అవసరమా అని ప్రశ్నించారు. ధర్మాధికారి లేని శారదాపీఠాన్ని ప్రభుత్వాలు పీఠంగా గుర్తించకూడదన్నారు. శాస్త్రం, వేదాలు, మంత్రాలు రాని ఈ స్వామిపై పూర్తి స్థాయిలో విచారణ జరపాలని కోరారు.

చోడవరం కేంద్రంగా ప్రజా పోరాటాలు

సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వెంకన్న

ప్రజాశక్తి-చోడవరం

చోడవరం కేంద్రంగా భవిష్యత్తులో ప్రజా పోరాటాలు నిర్వహిస్తామని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు డి.వెంకన్న గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటాలు నిర్వహిస్తున్న సిపిఎం అనకాపల్లి జిల్లా స్థాయి రాజకీయ శిక్షణా తరగతులు ఈ నెల 22, 23 తేదీలలో రెండు రోజులు పాటు చోడవరంలోని శ్రీకాంత్ కళ్యాణ మండపంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలోని చోడవరం, మాడుగుల నియోజకవర్గాలు అత్యంత వెనుకబడి ఉన్నాయని, వీటిపై కొత్త ప్రభుత్వం దృష్టి సారించాలని కోరారు. రెండు నియోజకవర్గాలకు విద్య, వైద్యం, మౌలిక సదుపాయాల కేంద్రంగా చోడవరం ఉందని తెలిపారు. అందువల్ల దేవరాపల్లి, బుచ్చయ్యపేట, చీడికాడ, వి.మాడుగుల, కె.కోటపాడు వంటి మండలాల నుండి చోడవరానికి బస్సు సౌకర్యాలు కల్పించాలని, ఈ రెండు నియోజకవర్గాల పరిధిలో అత్యధిక ఉన్న గిరిజన గ్రామాలను 5వ షెడ్యూల్‌లో చేర్చాలని, దళిత, గిరిజనులు అభివృద్ధికి ఈ ప్రాంతంలో ప్రత్యేక శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేసి, ఉపాధి అవకాశాలు కల్పించాలని, గోవాడ సుగర్ ఫ్యాక్టరీని ఆధునికీకరించి, చెరకు పంటను ప్రోత్సహించాలని, మార్కెట్ యార్డును అభివృద్ధి చేయాలని, దేవరాపల్లిలో హాస్టల్‌తో కూడిన డిగ్రీ కాలేజీ, రైతులకు కోల్డ్ స్టోరేజ్ ఏర్పాటు చేయాలని, స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ ఏర్పాటు చేయాలని, చోడవరం ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సేవలు మెరుగుపర్చాలని, ఇరిగేషన్ ప్రాజెక్టులకు నిధులు కేటాయించి అభివృద్ధి చేయాలని, రోడ్లను అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యలపై ఈ రాజకీయ శిక్షణ తరగతుల్లో చర్చించి చోడవరం కేంద్రంగా భవిష్యత్తు పోరాటాలకు కార్యాచరణ రూపకల్పన చేస్తామని చెప్పారు.

గౌరవ డాక్టరేట్ స్వీకరిస్తున్న ప్రవీణ్‌కుమార్

ఆళ్ల ప్రవీణ్‌కుమార్‌కు గౌరవ డాక్టరేట్

ప్రజాశక్తి -అనకాపల్లి : ప్రముఖ సంఘ సేవకుడు, క్రీడాకారుడు అబ్దుల్ కలాం సేవా సంఘం వ్యవస్థాపక ఛైర్మన్ ఆళ్ల ప్రవీణ్ కుమార్ గౌరవ డాక్టరేట్ అందుకున్నారు. అమెరికాకు చెందిన డేసింగ్ థియోలాజికల్ యూనివర్సిటీ అనుబంధ సంస్థ గాడ్స్ ఎండ్ హోలీ స్పిరిట్ థియలాజికల్ అకాడమీ ఛైర్మన్ ఆర్చిషప్ ఎం.వరప్రసాద్, రిజిస్టర్ డాక్టర్ మరియాకుమార్ ప్రైవేట్ కార్యాలయంలో ఈ మేరకు డాక్టరేట్ అందజేశారు. డాక్టరేట్ అవార్డుతో పాటు సర్టిఫికెట్, మెమెంటో, గోల్డ్‌మెడల్, ఐడెంటికార్డు బహూకరించారు. ఈ సందర్భంగా ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ తన సామాజిక సేవలను గుర్తించి డాక్టరేట్ ఇచ్చినందుకు చాలా సంతోషంగా వుందన్నారు. సంస్థ వైస్ ఛైర్మన్ డాక్టర్ స్టీవెన్ రాజ్, డాక్టర్ పట్టాను అందజేశారు. డాక్టర్ డిపి రాజ్, శ్రీనివాస్, లాస్య శ్రీ, తదితరులు పాల్గొన్నారు.

తారక్‌నాథ్‌కు నివాళులర్పిస్తున్న ఎస్‌బిఐ సిబ్బంది

ఎస్‌బిఐ యూనియన్ నేత తారకనాథ్‌కు ఘన నివాళి

ప్రజాశక్తి- సబ్బవరం

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్టాఫ్ యూనియన్ అమరావతి సర్కిల్ కార్మిక నేత కామ్రేడ్ తారకనాథ్ 20వ వర్ధంతి కార్యక్రమం స్థానిక ఎస్‌బిఐలో గురువారం నిర్వహించారు. తారకనాథ్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా యూనియన్ రీజనల్ సెక్రటరీ పైలా ప్రసాదరావు మాట్లాడుతూ యూనియన్ జనరల్ సెక్రటరీ ఎల్.చంద్రశేఖర్ పిలుపు మేరకు అనకాపల్లి జిల్లాలోని అన్ని బ్రాంచీలలో తారకనాథ్‌కు నివాళులర్పిస్తూ సేవా కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. ఇందులో భాగంగా మండలంలోని పెద్దగొల్లలపాలెంలో దంపతులు చందా నూకరాజు, కనక గత నెలలో మరణించగా, ఈ విషయం మీడియా కథనాల ద్వారా తెలుసుకొన్న పైలా ప్రసాదరావు రూ.10వేలు ఆర్థిక సహాయాన్ని మృతుల కుమారులకు అందజేశారు. ఇంకా ఎవరైనా దాతలు ఉంటే వారికి సహకరించాలని కోరారు. ఎలమంచిలి మండలం కొక్కిరాపల్లి ప్రేమ సాగర్ అనాధ ఆశ్రమానికి, అచ్యుతాపురంలోని అనాధ పాఠశాలకు సేవలు అందించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో స్థానిక సెక్రటరీలు మురళి, కళ్యాణ్, రమేష్, నిహార్, శ్రీరాములు, జివి రమేష్, లక్ష్మి, పెంటయ్య, కమలాకర్ తదితరులు పాల్గొన్నారు.

హోం మంత్రిని కలిసిన బాలాజీ

ప్రజాశక్తి-అనకాపల్లి : రాష్ట్ర హోం శాఖ మంత్రిగా బాధ్యతలు తీసుకున్న పాయకరావుపేట శాసనసభ్యురాలు వంగలపూడి అనితను టిడిపి రాష్ట్ర కార్యదర్శి కొట్ని బాలాజీ గురువారం మర్యాదపూర్వకంగా కలిసి శుభకాంక్షలు తెలియజేశారు. అనంతరం వెంకటేశ్వర స్వామి చిత్రపటాన్ని బహూకరించారు.

మాదక ద్రవ్యాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

ప్రజాశక్తి -అనకాపల్లి

మాదకద్రవ్యాల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని ఎన్ఫోర్స్‌మెంట్ సూపరింటెండెంట్ కేజే సింహాచౌదరి, అసిస్టెంట్ ఎన్ఫోర్స్‌మెంట్ సూపరింటెండెంట్ డి శైలజ రాణి పేర్కొన్నారు. జూన్ 26 వ తేదీన అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దినోత్సవం సందర్భంగా స్థానిక శ్రీకన్య జూనియర్ కళాశాలలో గురువారం యాంటీ డ్రగ్ క్యాంపెయిన్‌ను నిర్వహించారు. ముఖ్య అతిథులుగా పాల్గొన్న సింహా చౌదరి, డి.శైలజ రాణి మాట్లాడుతూ విద్యార్థులు మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని, తమకు తెలిసిన సమాచారాన్ని ఎన్ఫోర్స్‌మెంట్ సిబ్బందికి తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సెబ్ ఇన్స్పెక్టర్ డి.అనిల్ కుమార్, సబ్ ఇన్స్పెక్టర్ జి.శ్రీనివాసరావు, ఎన్ఫోర్స్‌మెంట్ కానిస్టేబుల్స్ నాయుడు, వెంకటేష్, కళాశాల సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

మాదక ద్రవ్యాల అనర్థాలపై అవగాహన సదస్సు

సబ్బవరంలో అవగాహన కల్పిస్తున్న పోలీసులు

సబ్బవరం : స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మాదకద్రవ్యాల అనర్థాలపై విద్యార్థులకు గురువారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ఎస్సై రాజశేఖర్ మాట్లాడుతూ విద్యార్థులు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని సూచించారు. మంచి సత్ప్రవర్తనతో చదువులపై దృష్టి సారించాలన్నారు. ఎవరైనా మాదక ద్రవ్యాల జోలికి వెళితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

యోగాతో ఆరోగ్యం

ప్రజాశక్తి -అనకాపల్లి : నిత్యం ఒత్తిడికి గురవుతున్న నేటి సమాజంలో సంపూర్ణ ఆరోగ్యం కావాలంటే యోగాతోనే సాధ్యమని శ్రీకృష్ణ యోగ సెంటర్ వ్యవస్థాపకులు బి.నరసింగరావు అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా యోగ సెంటర్లో పలు ఆసనాలపై విద్యార్థులకు వివరించారు. ప్రస్తుత రోజుల్లో మానవ జీవితం యాంత్రికం అయిపోయినందున యోగ తప్పనిసరిగా చేసి మనసుని మెదడును ప్రశాంతంగా ఉంచుకోవాలని తెలియజేశారు.

చోడవరం : స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ టి.రాధాకృష్ణ మాట్లాడుతూ యోగా వల్ల ఫిజికల్ ఫిట్నెస్, మానసిక ప్రశాంతత, ఆరోగ్యం కలుగుతుందని చెప్పారు. కార్యక్రమంలో ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఇన్స్పెక్టర్ ఏ శ్రీనివాసరావు, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ బి కిరణ్ కుమార్, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్స్ డీ మాల్యాద్రి, బిచ్చమ్మ, కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

నక్కపల్లి : మండలంలోని వేంపాడు గ్రామంలో గురువారం ప్రపంచ యోగా డే చైతన్య ర్యాలీ నిర్వహించారు. వేంపాడు ఆయుర్వేద ఆస్పత్రి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆధ్వర్యంలో యోగా చేద్దాం- ఆరోగ్యంగా వుందాం అనే నినాదంతో విద్యార్థులు ర్యాలీ చేపట్టారు. ఈ నెల 21న ప్రపంచ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని అన్ని పాఠశాలల్లో యోగా డే కార్యక్రమాలు చేస్తున్నట్లు యోగా ట్రైనర్ డి.రాంబాబు తెలిపారు. ర్యాలీలో వేంపాడు హైస్కూల్ ఇన్‌ఛార్జి హెచ్ఎం రవికుమార్, పీడీ రాం కుమార్, ఉప సర్పంచ్ అయినంపూడి అప్పలరాజు, శివ రామకృష్ణ, ఆయుష్ సిబ్బంది నర్సమ్మ, సాయి పాల్గొన్నారు.

అధిక ఫీజులు వసూలు చేస్తున్న కార్పొరేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి-అనకాపల్లి : ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా అధిక ఫీజు వసూలు చేస్తూ పాఠ్యపుస్తకాలు విక్రయిస్తున్న ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని జిల్లా విద్యా శాఖ అధికారి వెంకట లక్ష్మమ్మకు ఎఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో గురువారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జి.ఫణీంద్ర కుమార్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలు నిబంధనలకు విరుద్ధంగా పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్‌లు విక్రయిస్తూ అదనంగా ఫీజులు వసూలు చేస్తున్నట్లు చెప్పారు. తక్షణమే అటువంటి ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలపై ప్రభుత్వ అధికారులు కఠిన చర్యలు తీసుకొని పాఠశాలలను సీజ్ చెయ్యాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పాఠశాలలపై ప్రత్యక్ష దాడులకు దిగుతామని ఎఐఎస్ఎఫ్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు బి.బాబ్జి,జిల్లా నాయకులు జగదీష్, తాతాజీ తదితరులు పాల్గొన్నారు.

అంకితభావంతో పని చేసే వారికి గుర్తింపు

ప్రజాశక్తి-మునగపాక : అంకితభావంతో పనిచేసే వారికి సమాజంలో ఎప్పుడూ గుర్తింపు ఉంటుందని ఎంఈఓలు శివ నాయుడు, వేణుగోపాల్, దేవరాయలు అన్నారు. మండలంలోని తోటాడ జెడ్పీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడిగా 9 సంవత్సరాలు సేవలందించి ఇటీవల ఉద్యోగ విరమణ చేసిన బి.కుమార్‌కు హైస్కూల్ ఆవరణలో బుధవారం రాత్రి భారీ వీడ్కోలు కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంఇఒలు మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధితో పాటు విద్యార్థులు ఏటా ఉత్తమ ఫలితాలు సాధించడంలో కుమార్ ముఖ్య భూమిక పోషించారని కొనియాడారు. అనంతరం పేరెంట్స్ కమిటీ ఆధ్వర్యంలో కుమార్ దంపతులను ఘనంగా సన్మానించారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ఇన్చార్జ్ హెచ్ఎం సోమయాజులు, పేరెంట్స్ కమిటీ ఛైర్మన్ సూరిశెట్టి భాస్కరరావు, సర్పంచ్ దొడ్డి మంగవేణి భర్త కోటేశ్వరరావు, ఎంపిటిసిలు కాండ్రేగుల వెంకటలక్ష్మి, మద్దాల వీరు నాయుడు, గ్రామ పెద్దలు దొడ్డి బాలాజీ, షేక్ ఇస్మాయిల్, పొలమరశెట్టి కుమార స్వామి, బుద్ధ రామారావు, పొలమరశెట్టి నాగేశ్వరరావు, కొయిలాడ వెంకట్, బుద్ధ రమేష్, దొడ్డి రమేష్, కొత్తలంక త్రినాథ్, సీఆర్పీ మద్దాల గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

కుమార్ దంపతులను సత్కరిస్తున్న దృశ్యం

'నేను బడికి పోతా'పై అవగాహన ర్యాలీ

ప్రజాశక్తి-చోడవరం

బడి బయట పిల్లలను పాఠశాలల్లో చేర్పించేందుకు ప్రభుత్వం చేపట్టిన "నేను బడికి పోతా" కార్యక్రమంలో భాగంగా గురువారం మండలంలోని పలు గ్రామాల్లో అవగాహన ర్యాలీలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖాధికారులు యన్.ఐలక్ష్మి, కె.సింహాచలం మాట్లాడుతూ 6 నుంచి 14 సంవత్సరాల లోపు బాల బాలికలు పాఠశాలలోనే ఉండాలని, ఆ వయస్సు గల పిల్లలు బడికి వెళ్లకుంటే గుర్తించి వారిని బడిలో చేర్పించడానికి ఈ కార్యక్రమం చేపట్టినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో పలు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు బి.నాగరాజు, యన్.భాస్కరరావు, సిఆర్‌యమ్ టికెవియమ్.నాయుడు, గజపతినగరం కార్యదర్శి యశ్వంత్, సంక్షేమ సహాయకులు మహేష్, హరిత, మానస, పాఠశాల కమిటీ ఛైర్మన్లు సన్యాసిరావు, జగ్గ అప్పారావు, శ్రావణి, అంగన్వాడీ సిబ్బంది, ఆరోగ్య సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

'నేను బడికి పోతా'ను విజయవంతం చేయండి

సబ్బవరం : నేను బడికి పోతా కార్యక్రమాన్ని మండలంలో విజయవంతం చేయాలని ఎంఈఓలు ఎస్ లక్ష్మణరావు, బిఎస్ఎన్ మూర్తి కోరారు. స్థానిక ఐసిడిఎస్ కార్యాలయంలో గురువారం జరిగిన అంగన్వాడీ కార్యకర్తల సమావేశంలో వారు వారు మాట్లాడుతూ ఈ నెల 13 నుండి జూలై 12 వరకు నేను బడికి పోతా కార్యక్రమాన్ని గ్రామాల్లో నిర్వహించి బడి ఈడు పిల్లలను పాఠశాలల్లో చేర్పిస్తున్నట్లు తెలిపారు. అంగన్వాడీలు ఆయా గ్రామాల్లో డ్రాపౌట్ పిల్లలు ఉంటే వారిని సమీపంలో ఉన్న పాఠశాలల్లో చేర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ ప్రాజెక్టు ఆఫీసర్ వి.లలిత కుమారి, అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

కోటవురట్ల : ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను చేర్పించాలంటూ ఎంపిడిఒ కాశీవిశ్వనాథరావు కోరారు. గురువారం మండల పరిషత్ సమావేశ మందిరంలో ఎంఇఒ రామారావు ఆధ్వర్యంలో 'నేను బడికి పోతా' కార్యక్రమంపై ప్రధానోపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులతో కూడిన సదుపాయాలతో పాటు విద్యార్థులకు అవసరమైన అన్ని రకాల కిట్లను, ప్రభుత్వపరంగా ప్రయోజనాలను అందిస్తారని విద్యార్థుల తల్లిదండ్రులకు వివరించాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లోనే అర్హత కలిగిన ఉపాధ్యాయులతో మెరుగైన విద్య బోధన జరుగుతుందని తల్లిదండ్రులకు చెప్పాలన్నారు. కార్యక్రమంలో ఎంఇఒ రామారావు, పలు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

చోడవరంలో మానవహారం నిర్వహిస్తున్న విద్యార్థులు

ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

ప్రతి ఒక్కరూ నీటిని పొదుపుగా వాడాలి

ప్రజాశక్తి- కె.కోటపాడు : ప్రతి ఒక్కరూ నీటిని పొదుపుగా వాడాలని స్వచ్ఛభారత్ మండల కోఆర్డినేటర్ వేచలపు సత్యనారాయణ అన్నారు. మండలంలోని కె కోటపాడు, ఏ కోడూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు నీటి పొదుపుపై గురువారం అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధనం పొదుపు జాతికి బలం, జలం పొదుపు జాతికి జీవనమని పేర్కొన్నారు. ప్రతి వ్యక్తి రోజుకు 55 లీటర్ల నీటిని మాత్రమే వాడుకోవాలని ప్రపంచ ఆరోగ్య సంస్థ సూచించిందని చెప్పారు. ఆయా కార్యక్రమాల్లో పాఠశాల హెచ్ఎంలు, ఆర్‌డబ్ల్యుఎస్ సిబ్బంది ఈశ్వరరావు, రవి, కన్నంనాయుడు పాల్గొన్నారు.

మూలపేటలో గడ్డి మందు పిచికారీ

ప్రజాశక్తి-మునగపాక : మండలంలోని మూలపేట గ్రామంలో రోడ్డుకి ఇరువైపులా ఉన్న పిచ్చి మొక్కలు నాశనానికి గురువారం పారిశుధ్య కార్మికులచే గడ్డి మందు పిచికారీ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా మూలపేట సర్పంచ్ భీశెట్టి గంగపులనాయుడు మాట్లాడుతూ గ్రామంలో ప్రజలందరూ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే అంటువ్యాధులు ప్రబలకుండా నివారించవచ్చని చెప్పారు.

రేపు విద్యుత్ అంతరాయం

ప్రజాశక్తి-చోడవరం : విద్యుత్ లైన్ల మరమ్మతు కారణంగా శనివారం ఉదయం 8 నుండి సాయంత్రం 4 గంటల వరకు చోడవరంలో విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని ఏపీఈపీడీసీఎల్ ఎఈ శ్రీనివాసరాజు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. చోడవరంలోని వెంకయ్య గారి పేట, అన్నవరం, యడ్లవీధి, చైత్ర నగర్, గాంధీ గ్రామం, సిటిజన్ కాలనీ, గోవిందమ్మ కాలనీ, అంకుపాలెం ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలుపుదల చేస్తున్నామని, వినియోగదారులు సహకరించాలని కోరారు.

రత్నాకర్‌ను కలిసిన టిడిపి నేతలు

ప్రజాశక్తి-అనకాపల్లి : ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ కూటమి ఘన విజయం సాధించి కూటమి ప్రభుత్వం ఏర్పడిన సందర్భంగా టిడిపి రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి దాడి రత్నాకర్‌ని గురువారం కశింకోట మండలం జమాదులపాలెం, రామన్నపాలెం, మోసయ్యపేట, గోకివానిపాలెం, తీడ, పరవాడపాలెం గ్రామాలకు చెందిన పార్టీ నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. పట్టణంలోని లక్ష్మీనారాయణనగర్ పార్టీ కార్యాలయంలో దుస్సాలువతో సత్కరించారు.

ఎమ్మెల్యే గంటాకు రత్నాకర్ శుభాకాంక్షలు

ప్రజాశక్తి- అనకాపల్లి : సార్వత్రిక ఎన్నికల్లో భీమిలి ఎమ్మెల్యేగా ఘన విజయం సాధించిన గంటా శ్రీనివాసరావును టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దాడి రత్నాకర్ గురువారం గంటా కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా గంటా శ్రీనివాసరావుకు వెంకటేశ్వర స్వామి చిత్రపటాన్ని ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేశారు.

లారీల రికార్డులు తనిఖీ

ప్రజాశక్తి- అచ్యుతాపురం : అనకాపల్లి నుంచి అచ్యుతాపురం వైపు అధిక బరువుతో వస్తున్న లారీల రికార్డులను గురువారం అచ్యుతాపురం సిఐ ఎం.బుచ్చిరాజు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధిక బరువుతో వాహనాలు రాకపోకలు సాగించడం వలన అనేక సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని చెప్పారు. పరిమితికి మించి బరువులు తీసుకొచ్చినట్లైతే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

డ్రెయినేజీ గొయ్యి పూడ్చరూ..

ప్రజాశక్తి - కశింకోట : కశింకోట మండలం కొత్తూరు గ్రామంలో తాళ్లపాలెం- నర్సీపట్నం ప్రధాన రహదారిపై డ్రెయినేజీకి గొయ్యి పడింది. ఈ గొయ్యి వద్ద ప్రమాదాలు జరగకుండా స్థానికులు కర్రకు ఎర్ర గుడ్డ కట్టి అక్కడ పాతారు. ఈ మార్గంలో వాహన రాకపోకలు ఎక్కువగా ఉంటాయి. వాహనదారులు అదిమర్చే ప్రమాదానికి గురయ్యే అవకాశం ఉంది. ఈ గొయ్యి ప్రస్తుతం చిన్నదిగా ఉందని, పెద్ద గొయ్యిగా మారితే ఇబ్బందులు తప్పవని గ్రామస్తులు చెబుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి వెంటనే ఈ గొయ్యి పూడ్చాలని కోరుతున్నారు.

అందని బూట్లు, ఏక రూప దుస్తులు

ప్రజాశక్తి - యలమంచిలి

పాఠశాలలు తెరిచే సమయానికి విద్యార్థులకు అవసరమైన పాఠ్యపుస్తకాలు, నోటు బుక్కులు, బూట్లు, బ్యాగులు, బెల్టులు, డిక్షనరీలు, ఏకరూప దుస్తులు ఇవ్వాల్సి ఉండగా, అవి పూర్తిస్థాయిలో అందలేదు. పాఠశాలలు తెరిచి వారం రోజులు కావస్తున్నా పూర్తిగా అవి పాఠశాలలకు చేరలేదు. స్టాక్‌పాయింట్ల నుంచి పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్ మాత్రం ఆయా పాఠశాలలకు చేరాయి. కొన్ని పాఠశాలల్లో వాటిని విద్యార్థులకు పంపిణీ చేశారు. దుస్తులు మాత్రం వచ్చినా విద్యార్థులకు ఇంకా అందజేయలేదు. ప్రజాప్రతినిధుల చేత వాటి పంపిణీ చేయించాలని చూస్తున్నట్లు తెలిసింది. బూట్లు మాత్రం ప్రభుత్వం నుంచి సరఫరా కావలసి ఉందని మండల విద్యాధికారి మీనాక్షి తెలిపారు.

పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్, ఏకరూప దుస్తులు, బ్యాగులు, బూట్లు వంటివి ప్రభుత్వ పాఠశాలల్లో 1 నుండి 10వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తుంది. ఈ విధంగా చూస్తే మండలంలో 37 ప్రాథమిక పాఠశాలలు, 9 జిల్లా పరిషత్, ప్రభుత్వ

ఉన్నత పాఠశాలలు, 3 యుపి స్కూళ్లు, ఒకటి సోషల్ వెల్ఫేర్ స్కూలు ఉన్నాయి. వీట్లో 1వ తరగతి 858 మంది విద్యార్థులు, 2వ తరగతి -816, 3వ తరగతి -1,021, 4వ తరగతి 1,097, 5వ తరగతి-1,175, 6వ తరగతి-1,128, 7వ తరగతి-1,204, 8వ తరగతి - 1,111, 9వ తరగతి-1,072, 10వ తరగతి-1,107 మంది విద్యార్థులు ఉన్నట్లు మండల విద్యాశాఖ లెక్కలు చెబుతున్నాయి.

ఆచరణలోకి రాని 'ఎకో క్లబ్స్ ఫర్ మిషన్ లైఫ్'

పాఠశాలలు తెరిచినప్పటి నుంచీ పుస్తకాలు, పాఠాలతో కుస్తీ పట్టడం కాకుండా 'ఎకో క్లబ్స్ ఫర్ మిషన్ లైఫ్' పేరిట వారం పాటు వివిధ కార్యక్రమాలు చేపట్టాలని ఉన్నతాధికారులు భావించినప్పటికీ ఆ దశగా మండలంలో కార్యక్రమాలు నిర్వహించలేదు. కొత్త ప్రభుత్వం ఏర్పడ్డ తర్వాత రోజు నుండి పాఠశాలలు తెరుచుకోవడంతో ఆ ఉత్సాహ వాతావరణంలో ఉపాధ్యాయులు కాస్త ఊపిరి పీల్చుకున్నారనే చెప్పాలి. నిజానికి మంగళవారం (ఈ నెల 18న) కిచెన్ గార్డెన్‌లు ఏర్పాట్లు చేయించాలి. పాత బకెట్లు, ప్లాస్టిక్ సీసాల్లో మెక్కలు పెంచేలా విద్యార్థుల్ని ప్రోత్సహించాలి. బుధవారం (19న) విద్యార్థులకు విద్యుత్ వ్యవస్థపై అవగాహన కల్పించాలి. వృథాగా లైట్లు వెలక్కుండా, ఫ్యాన్లు తిరక్కుండా విద్యుత్ పొదుపుపై అవగాహన కల్పించాలి. గురువారం (20న) నీటి సంరక్షణ గురించి వివరించాలి. కుళాయిలు పనిచేసే విధానం, లీకేజీలు అరికట్టడం, నీటి స్వచ్ఛతపై అవగాహన కల్పించాలి. ఇవన్నీ ఎకో క్లబ్స్ ఫర్ మిషన్ లైఫ్ కార్యక్రమాలు. ఈ క్లబ్స్‌లో విద్యార్థుల్ని సభ్యులుగా చేర్చి నిర్వహించాలి.

కోతులు నుండి రక్షణ కల్పించాలని వినతి

తహశీల్దారుకు వినతిపత్రం ఇస్తున్న రైతులు

ప్రజాశక్తి-మునగపాక

స్థానిక పూరీటిగెడ్డ, గెడ్డవతల ప్రాంతాల రైతుల కమతాల్లో సుమారు 100కు పైగా కోతులు విచ్చలవిడిగా సంచరిస్తూ పంటలను పాడు చేస్తున్నాయని, వాటి నుండి రక్షణ కల్పించాలని స్థానిక తహశీల్దార్ పాపారావుకు ఆ ప్రాంత రైతులు గురువారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ కోతులు గుంపులుగా తిరుగుతూ మహిళలను, వృద్ధులను భయభ్రాంతులకు గురి చేస్తూ పరుగులెత్తిస్తున్నాయని తెలిపారు. తమ పొలాల్లోని జామి, బొప్పాయి, కొబ్బరి, మొక్కజొన్న తదితర పంటలకు కోతులు నష్టం చేస్తున్నాయని పేర్కొన్నారు. తమ పశువుల పాకల్లో ఉన్న చద్దన్నం క్యారియర్లను, తినుబండారాలను నాశనం చేసి ఛిద్రం చేస్తున్నాయని, పశువుల దాణాలు నేలపాలు చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. వాటిని బెదిరిస్తే తమపై దాడులు చేస్తున్నాయన్నారు. కోతులను పట్టుకొని అటవీ ప్రాంతాలకు తరలించాలని కోరారు. కార్యక్రమంలో గ్రామ రైతు సంఘం అధ్యక్షులు ఆడారి మహేష్, ఏపీ ఉపాధి హామీ కూలీల సంఘం మండల గౌరవ అధ్యక్షులు ఎస్.బ్రహ్మాజీ, వేగి శివ, పెంటకోట ప్రకాష్, దాడి వీరబాబు పాల్గొన్నారు.

అంగన్వాడీల్లో గ్రాడ్యుయేషన్ డే వేడుకలు

ప్రజాశక్తి - బుచ్చయ్యపేట, వడ్డాది

బుచ్చయ్యపేట మండలంలో పలు గ్రామ పంచాయతీల్లో ఉన్న అంగన్వాడీ కేంద్రాల్లో గురువారం గ్రాడ్యుయేషన్ డే వేడుకలు నిర్వహించారు. ఆట పాటల కోసం అంగన్వాడీకి పోదాం అంటూ మండలంలోని కోమల్లపూడి, లోపూడి, విజయరామరాజుపేట, సచివాలయాల పరిధిలోని అంగన్వాడీ చిన్నారులతో ర్యాలీలు నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ సూపర్వైజర్ రాజరాజేశ్వరి మాట్లాడుతూ అంగన్వాడీ పరిధిలో ఐదు సంవత్సరాలు నిండిన పిల్లల్ని స్కూలుకి పంపించడానికి వీడ్కోలు పలుకుతూ మూడు సంవత్సరాలు నిండిన పిల్లలను అంగన్వాడీకి స్వాగతిస్తూ ఈ గ్రాడ్యుయేషన్ డే, అంగన్వాడీ బాట కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. కోమలపూడి సచివాయం పరిధిలో ఐదుగురు, లోపూడి పరిధిలో 21 మంది, విజయరామరాజుపేట పరిధిలో 10 మంది ఐదు సంవత్సరాల నిండిన పిల్లలను స్కూళ్లకు పంపిస్తున్నట్లు తెలిపారు. మూడు సంవత్సరాలు నిండిన పిల్లలు

గ్రాడ్యుయేషన్ డేలో పాల్గొన్న చిన్నారులు

కోమలపూడి పరిధిలో నిండిన ఆరుగురు, లోపూడి పరిధిలో 14, విజయరామరాజుపేట పరిధిలో ఎనిమిది మంది పిల్లలను అంగన్వాడీ కేంద్రాల్లో చేర్పించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సిబ్బంది ఎ.ధనలక్ష్మి, కుసుమకుమారి, జ్యోతి, లలిత సత్య, నూకరత్నం, వరహాలమ్మ, లలిత, అంగన్వాడీ హెల్పర్ నాగమణి, వైద్య, సచివాలయ సిబ్బంది, లబ్ధిదారులు పాల్గొన్నారు.

కోట్నివీధి సచివాలయాన్ని సందర్శించిన నీలబాబు

ప్రజాశక్తి-అనకాపల్లి : టిడిపి జీవీఎంసీ 84వ వార్డు ఇన్చార్జ్ మాదంశెట్టి నీలబాబు గురువారం కోట్నివీధి సచివాలయాన్ని సందర్శించారు. సచివాలయం సిబ్బందితో సమావేశమై స్థానిక డ్రైనేజీ, వెల్ఫేర్, ఇతర సమస్యలపై చర్చించారు. ప్రజా సమస్యలపై వచ్చినవారు పట్ల, టిడిపి, జనసేన, బిజెపి కార్యకర్తలు వచ్చినప్పుడు ఆలస్యం చేయకుండా వెంటనే స్పందించి సమస్యలు పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో టిడిపి, జనసేన నాయకులు కోట్ని రాంబాబు, తలారి లక్ష్మీ, కోట్ని సూరిబాబు, దుడ్డి నాగేశ్వరరావు, ప్రసాద్, బోడి వెంకట్రావు, దొంక దుర్గి నాయుడు, కోట్ని నాగమణి, ఇల్లపు శ్రీను, సబ్బవరం సింహాచలం, షేక్ రియాజ్ పాల్గొన్నారు.

ప్రాథమిక స్థాయిలోనే పునాది వేయాలి

ప్రజాశక్తి-అనకాపల్లి : విద్యార్థులకు ప్రాథమిక స్థాయిలోనే పునాది వేయాలని పాఠశాల విద్య ప్రాంతీయ సంయుక్త సంచాలకులు విజయ భాస్కర్ పేర్కొన్నారు. సెయింట్ జాన్స్ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో గురువారం జిల్లా స్థాయి ప్రధానోపాధ్యాయుల సమావేశం జరిగింది. ముఖ్యఅతిథిగా విజయభాస్కర్ మాట్లాడుతూ ప్రపంచ యోగ దినోత్సవం సందర్భంగా శుక్రవారం ప్రతి పాఠశాలలో విద్యార్థుల చే యోగ ఆసనాలు వేయించి ఆ ఫోటోలు సంబంధిత వెబ్సైట్లో పంపాలన్నారు. విద్యార్థులు ఏ స్థాయిలో ఉన్న వారిని ఉన్నతంగా తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులు తీసుకోవాలన్నారు. సమావేశంలో జిల్లా విద్యాధికారి ఎం వెంకట లక్ష్మమ్మ, ఉపవిద్యాధికారి అప్పారావు పాల్గొన్నారు.

డైట్‌లో ఓరియంటేషన్ ప్రోగ్రామ్

ప్రజాశక్తి-అనకాపల్లి

దాడి ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ తన కొత్త బ్యాచ్ డిప్లొమా విద్యార్థులకు సంస్థ దృష్టి, లక్ష్యం, విలువలు పరిచయం చేయడానికి ఉద్దేశించిన ఓరియంటేషన్ ప్రోగ్రామ్ గురువారం నిర్వహించారు. అధ్యాపకుల నుండి తెలివైన చర్చలు, ఇంటరాక్టివ్ సెషన్‌లు, ఐస్ బ్రేకింగ్ కార్యకలాపాలు, లైబ్రరీ సౌకర్యాలు, విద్యార్థి కౌన్సెలింగ్, ప్లేస్‌మెంట్ సహాయం, సహాయ సేవలను విద్యార్థులు పరిచయం చేశారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న కళాశాల చైర్మన్ దాడి రత్నాకర్ మాట్లాడుతూ విద్యార్థులు తమ విద్యా ప్రయాణాన్ని ఉత్సాహంగా, అంకితభావంతో చేయాలన్నారు. డిప్లొమా ప్రిన్సిపాల్ డాక్టర్ దుర్గా శ్యామ్ ప్రసాద్ తన ప్రసంగంలో విద్యార్థుల సమగ్ర వికాసానికి సంస్థ అందిస్తున్న అకడమిక్ సహాయాన్ని గురించి మాట్లాడారు. ఇనిస్టిట్యూట్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్.వైకుంఠరావు, అకడమిక్ కోఆర్డినేటర్ ఎ.కృష్ణనాగ్, డిప్లొమా కోఆర్డినేటర్ ఎస్.సరిత రాణి, అధ్యాపకులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డైట్ కళాశాల చైర్మన్ దాడి రత్నాకర్

నేడు ఆలయ భూముల కౌలుకు వేలం

ప్రజాశక్తి-దేవరాపల్లి : మండలంలోని చిననందిపల్లి శ్రీఉమానీలకంఠేశ్వరస్వామి ఆలయానికి చెందిన సుమారు 8 ఎకరాల 40 సెంట్లు భూములు కౌలుకు ఇచ్చేందుకు ఈ నెల 21వ తేదీన ఆలయంలో వేలంపాట నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈవో ఈఎన్ఎస్.శర్మ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. చిననందిపల్లి రెవిన్యూలో సర్వే నెంబరు 50లో 3 ఎకరాల 37 సెంట్లు, సర్వే నెంబరు112లో 5 ఎకరాల 3 సెంట్లు భూమి ఉందని, ఈ భూమిని 3 సంవత్సరాల పాటు కౌలుకు ఇచ్చేందుకు 21వ తేదీన వేలం పాట నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. రూ.3వేల చెల్లించి ఈ వేలంపాటలో పాల్గొనవచ్చని, పాత అయిన తక్షణమే హెచ్చు పాటదారుడు మొదటి సంవత్సరం కౌలు చెల్లించాలని తెలిపారు. మరింత సమాచారం కొరకు వద్దాది ఉమా నీలకంఠేశ్వర స్వామి ఆలయం వద్ద కార్యాలయానికి వచ్చి పనివేళల్లో మీ సందేహాలను అడిగి తెలుసుకోవచ్చని పేర్కొన్నారు.

రాయితీపై వరి విత్తనాల పంపిణీ

ప్రజాశక్తి-నర్సీపట్నం టౌన్ : మండలంలోని ధర్మసాగరం రైతు భరోసా కేంద్రం వద్ద మండల స్థాయిలో రాయితీపై వరి విత్తనాల పంపిణీ కార్యక్రమాన్ని గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎడిఎ టి.శ్రీదేవి మాట్లాడుతూ నర్సీపట్నం మండలానికి 658 క్వింటాళ్ల వరి విత్తనాలు వచ్చాయని, రైతులంతా విత్తన మార్పిడి చేసుకుని, అందుబాటులో ఉన్న నూతన వంగడాలను వేసుకోవాలని సూచించారు. నర్సీపట్నం జెడ్‌పిటిసి సుకల రమణమ్మ మాట్లాడుతూ రైతులందరికీ సరిపడా విత్తనాలు సకాలంలో అందించాలని, సమయానికి అనుగుణంగా రైతులకు సూచనలు, సలహాలు అందిస్తూ వ్యవసాయ సిబ్బంది అందుబాటులో ఉండాలని సూచించారు. నర్సీపట్నం ఎంఎఒ డి.అప్పారావు మాట్లాడుతూ మండలంలో 10 రైతు భరోసా కేంద్రాలలో విత్తన పంపిణీకి ఏర్పాటు చేశామన్నారు. కార్యక్రమంలో ధర్మసాగరం సర్పంచ్ గొంప కన్నయ్యనాయుడు, చెట్టుపల్లి గజాల సూరిబాబు, నాయకులు, రైతులు, వి హెచ్‌ఎ నీలవేణి, వ్యవసాయ శాఖ సిబ్బంది, ఆర్‌బికె ఇన్‌ఛార్జిలు పాల్గొన్నారు.

గొలుగొండలో వరి విత్తనాలు పంపిణీ చేస్తున్న నేతలు, అధికారులు

గొలుగొండ : ప్రభుత్వం రైతులకుకేటాయించిన పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఎంపిపి గజ్జలపు మణి కుమారి అన్నారు. గురువారం మండల పరిషత్ సమావేశ మందిరంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు విత్తనాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా టిడిపి అధ్యక్షులు అడిగర్ల అప్పలనాయుడు మాట్లాడుతూ రైతు భరోసా కేంద్రాల ద్వారా అందుబాటులో ఉండే విత్తనాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.. వ్యవసాయ అధికారిని సుధారాణి మాట్లాడుతూ ఒడలంలో సాంబమసూరి, శ్రీకాకుళం సన్నాలుతోపాటు పలు కొత్త వరివంగడాలు అందుబాటులో ఉన్నాయన్నారు. కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు చిటికెల సాంబమూర్తి, సుర్ల బాబ్జి, చోద్యం సర్పంచ్ ఆదపురెడ్డి గోపాలకృష్ణ, వ్యవసాయసిబ్బంది పాల్గొన్నారు.

అనకాపల్లి:మండలంలోని తుమ్మపాల గ్రామంలో మండల వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు సబ్సిడీపై వరి విత్తనాలు గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపిటిసి చదరం నాగేశ్వరరావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రైతులకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటుందని చెప్పారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ బీవీ సత్యవతి, మండల వ్యవసాయ అధికారి రంగాచారి, తుమ్మపాల సర్పంచ్ పెంటయ్య నాయుడు, మాజీ సర్పంచ్ కర్రి బాబి, జనసేన నాయకులు బొడ్డపాటి రామ్ కుమార్, పీలా విశ్వేశ్వరరావు, టిడిపి నాయకులు రాపేటి రామ్‌కుమార్, కొణతాల రమణబాబు, సందిన సునీల్, ఎంపిటీసీలు పంచదారల కన్నారావు, ఉప సర్పంచ్ చదరం చిన్న పాల్గొన్నారు.

మునగపాక : మండలంలోని వాడ్రాపల్లి గ్రామంలో గురువారం అగ్రికల్చర్ అసిస్టెంట్ తులసి ఆధ్వర్యంలో వరి విత్తనాలు రైతులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆర్జీఎల్ సబ్సిడీ పోగా రూ.854, బీపీటీ రూ.795కు రైతులకు అందిస్తున్నట్లు చెప్పారు. రైతులు ఆన్‌లైన్‌లో పేర్లు నమోదు చేసుకుని సబ్సిడీపై వరి విత్తనాలు పొందాలని ఆమె కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ కాండ్రేగుల నూకరాజు, టిడిపి నాయకులు మళ్ల వరాహనరసింగరావు, కోయిలాడ దశావతారం, మళ్ల రాజేష్, మళ్ల శేషు, కాండ్రేగుల నూకపుర్రావు, గుబ్బల సత్యనారాయణ, ఆడారి నూక సత్యవతి, కూటమి నేతలు, రైతులు పాల్గొన్నారు.

కశింకోట : మండలంలోని తాళ్లపాలెం గ్రామంలో సచివాలయ వ్యవసాయ సహాయకులు సన్యాసినాయుడు ఆధ్వర్యంలో గురువారం రాయితీపై వరి విత్తనాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ గల్లా రాజు, ఎంపిటిసి లగిశెట్టి భవాని గణేష్, అప్పికొండ అప్పారావు, జనసేన నాయకులు కర్రి వెంకట సత్యనారాయణ, కర్రి లోవరాజు, కర్రి సత్తిబాబు, కర్రి గోవింద్, కర్రి రాజు, సునీల్, పుర్రె నారాయణరావు, పుర్రె నరసింగరావు పాల్గొన్నారు.

రామోజీ సేవలు మరువలేనివి

రామోజీకి సంస్మరణ సభలో ఎంపీ శ్రీభరత్, జర్నలిస్టులు

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : తెలుగు పత్రికా రంగంలో విలువలతో ఈనాడు పత్రికను నడిపిన చెరుకూరి రామోజీరావు విలువలు, పట్టుదలకు నిలువుటద్దంగా నిలిచారని విశాఖ పార్లమెంట్ సభ్యులు ఎం.శ్రీభరత్ అన్నారు. గురువారం శివాజీపాలెంలోని సవేరా ఫంక్షన్ హాలులో కీర్తిశేషులు రామోజీరావు సంస్మరణ సభ నిర్వహించారు. రామోజీ గ్రూపు సంస్థల పూర్వ ఉద్యోగుల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలోపాల్గొన్న శ్రీభరత్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి రామోజీ పత్రికాపరంగా ఎంతో కృషి చేశారన్నారు. ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న పాలకుల విధానాలను ప్రశ్నించి మార్పును తీసుకొచ్చారన్నారు. తూర్పు శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణబాబు మాట్లాడుతూ ముందుచూపు, పట్టుదలతో తాను అనుకున్న లక్ష్యాలను సాధించిన మహోన్నత వ్యక్తి రామోజీరావు అన్నారు. కార్యక్రమంలో ఈనాడు పూర్వ ఎడిషన్ ఇన్‌ఛార్జి సర్వేశ్వరరావు, రామోజీ గ్రూపు సంస్థల మాజీ ఉద్యోగస్తులు దాసరి శివ కుమార్ రెడ్డి, జి.సత్యనారాయణ, జి.ములకోటి, సుబ్బయ్య, అర్.(శీనివాసరావు, ఎవి. సత్యనారాయణ, పేడాడ రమేష్, సత్య ప్రసాద్, అరుణ్ కుమార్, రాజేష్ పాడి, అర్‌వి.రమణ పాల్గొన్నారు.

ఎయు విసిపై విచారణ చేపట్టాలి

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : ఆంధ్ర యూనివర్సిటీ ఉపకులపతి పివిజిడి.ప్రసాద్ రెడ్డిపై తక్షణమే విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ గురువారం ఆంధ్ర యూనివర్సిటీ ప్రధాన ద్వారం వద్ద ఆంధ్ర యూనివర్సిటీ పరిరక్షణ పోరాట కమిటీ ఆధ్వర్యంలో దీక్ష ప్రారంభమైంది. ఎబిఎస్‌ఎఫ్, ఎబివైఎఫ్ నాయకులు దీనికి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయా సంఘాల జిల్లా కార్యదర్శులు యు.నాగరాజు, వై.రాంబాబు మాట్లాడారు. ఐదు సంవత్సరాలుగా యూనివర్సిటీలో పలు అక్రమాలు చోటుచేసుకుంటూనే ఉన్నాయన్నారు. ఆంధ్ర యూనివర్సిటీ పరిరక్షణ పోరాట కమిటీ నాయకులు డాక్టర్ ఎం.సురేష్ మీనన్, డాక్టర్ పి.శ్రీనివాస్, ఆరేటి మహేష్, డాక్టర్ దాస్, డాక్టర్ నాయుడు, డాక్టర్ సురేష్, సాగర్ పాల్గొన్నారు.

హోంమంత్రికి సత్కారం

హోంమంత్రి అనితతో రాజధాని మహిళా రైతులు

ప్రజాశక్తి -నక్కపల్లి : అమరావతి సచివాలయంలో హోంమంత్రి వంగలపూడి అనితను అమరావతి ప్రాంతానికి చెందిన జెఎసి మహిళా రైతులు బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సత్కరించినట్లు నక్కపల్లి తెలుగుదేశం పార్టీ మండల శాఖ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ తెలిపారు.అమరావతి రాజధాని పోరాటం సమయంలో చంద్రబాబు, ఇతర నేతలు వెన్నుదన్నుగా నిలబడ్డారని మహిళా రైతులు గుర్తు చేశారు. ఈ సందర్భంగా మహిళల పోరాట స్ఫూర్తిని హోంమత్రి అనిత అభినందించారు ప్రధాని నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబు, జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ కూటమి త్రయం నేతృత్వంలో అమరావతి రాజధాని నిర్మాణం విజయవంతంగా సాకారమౌతుందని వారికి హోంమంత్రి అనిత భరోసానిచ్చారు.

భూసార పరీక్షలకు మట్టి నమూనాల సేకరణ

ప్రజాశక్తి- నక్కపల్లి :భూసార పరీక్షలకు మట్టిన నమూనాలు సేకరించాలని వ్యవసాయ సిబ్బందికి వ్యవసాయ అధికారి ఉమాప్రసాద్ సూచించారు. గురువారం భూసార పరీక్షలకు మట్టి నమూనాల సేకరణపై వ్యవసాయ సిబ్బందికి అవగాహన కల్పించారు.భూసార పరీక్షల ద్వారా భూసారాన్ని, సూక్ష్మ పోషకాలు విశ్లేషించి వేయవలసిన పంటలు, ఎరువులు మోతాదు నిర్ధారించడం జరుగుతుందని , సమస్యాత్మక భూములు ముఖ్యంగా చౌడు నేలలను గుర్తించి వాటిని సాగుకు యోగ్యంగా మార్చేందుకు చేపట్టాల్సిన చర్యలపై రైతులకు సూచనలు చేస్తామన్నారు. మండలంలోని పలు గ్రామాల్లో 400 మట్టి నమూనాల సేకరణ లక్ష్యంగా సిబ్బందికి నిర్దేశించారు. వ్యవసాయ సిబ్బంది సేకరించిన మట్టి నమూనాలను అనకాపల్లి భూసార పరీక్ష కేంద్రానికి పంపించి, వచ్చిన నివేదిక ఆధారంగా రైతులకు సూచనలు చేస్తామన్నారు. కార్యక్రమంలో ఎఇఒ సత్యనారాయణ, ఆయా గ్రామాల వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

జగన్‌ను కలిసిన మాజీ ఎమ్మెల్యే గణేష్

ప్రజాశక్తి-నర్సీపట్నం టౌన్ : నర్సీపట్నం మాజీ ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ గురువారం మాజీ ముఖ్యమంత్రి, వైసిపి అధినేత జగన్ మోహన్ రెడ్డిని కలిశారు. తాడేపల్లిలోని జగన్ నివాసంలో కుమారులతో మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం నియోజకవర్గంలోని ప్రస్తుత పరిణామాలను జగన్‌కు వివరించారు. కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

జగన్‌తో మాజీ ఎమ్మెల్యే గణేష్

పలుచోట్ల ఈస్ట్ కోస్ట్ రైల్వే జిఎం తనిఖీలు

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : ఈస్ట్ కోస్ట్ రైల్వే జనరల్ మేనేజర్ పరమేశ్వర్ ఫంక్వాల్ విజయనగరం–రాయగడ, రాయగడ–కోరాపుట్ సెక్షన్‌లలో గురువారం ఉదయం మౌలిక సదుపాయాల అభివృద్ధి, కార్యాచరణ సామర్థ్యంపై దృష్టి సారించి తనిఖీలు చేపట్టారు. రాయగడ ప్రాంతంలో ట్రాఫిక్ పనుల పురోగతిని అంచనా వేశారు. రైల్వే కార్యకలాపాలపై సమీక్ష జరిపారు. కొనసాగుతున్న ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు అనంతరం విజయనగరం, బొబ్బిలి, పార్వతీపురం, రాయగడ, దమంజోడితో సహా పలు స్టేషన్లను తనిఖీ చేశారు. ప్రయాణికులకు అందుతున్న సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట డివిజనల్ రైల్వే మేనేజర్ సౌరభ్ ప్రసాద్, చీఫ్ ట్రాక్ ఇంజినీర్ కె.ధనుంజయరావు, చీఫ్ ఫ్రైట్ ట్రాన్స్‌పోర్ట్ మేనేజర్ దిబ్యజన్ రాయ్ పాల్గొన్నారు.

జనసేనలోకి వైసిపి మాజీ కౌన్సిలర్

ప్రజాశక్తి-నర్సీపట్నం టౌన్ : నర్సీపట్నం మున్సిపాలిటీ జోగినాధునిపాలెనికి చెందిన వైసీపీ మాజీ కౌన్సిలర్ వర్రే శ్రీనివాసరావు అతని అనుచరులతో కలిసి గురువారం జనసేన పార్టీలో చేరారు. ఈ సందర్భంగా జనసేన నర్సీపట్నం నియోజకవర్గ ఇన్‌చార్జ్ రాజాన వీర సూర్యచంద్ర వారందరికి పార్టీ కండువా వేసి ఆహ్వానించారు. అనంతరం సూర్యచంద్ర మాట్లాడుతూ పార్టీ సిద్ధాంతాలు, పవన్ కల్యాణ్ ఆశయాలకు అనుగుణంగా నడుచుకోవాలని కోరారు.కార్యక్రమంలో నర్సీపట్నం టౌన్ అధ్యక్షులు అద్దేపల్లి గణేష్, నియోజకవర్గ ఎస్సీ సెల్ కన్వీనర్ డాక్టర్ కోన నారాయణరావు, గొలుగొండ మండల అధ్యక్షులు గండెం దొరబాబు, సీనియర్ నాయకులు రేగబళ్ల శివ, నాతవరం మండల అధ్యక్షులు వెలగల వెంకటరమణ, మాకవరపాలెం అధ్యక్షులు సేనాపతి శేషు, నర్సీపట్నం రూరల్ అధ్యక్షులు మోపాడ చిరంజీవి పాల్గొన్నారు.

అరకొరగా పాఠ్యపుస్తకాలు

పాఠశాలలకు అరకొరగా వచ్చిన పాఠ్యపుస్తకాలు

ప్రజాశక్తి -కొత్తకోట : రావికమతం మండలంలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు పాఠ్యపుస్తకాల సరఫరా గురువారం చేపట్టారు. మండలంలో 51 ప్రాథమిక, తొమ్మిది ప్రాథమికోన్నత, మరో తొమ్మిది జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలతో పాటు కస్తూరిబా గాంధీ పాఠశాల, ఏపి మోడల్ స్కూల్‌తో కలుపుకుని 71 పాఠశాల లు ఉన్నాయి. ఆయా పాఠశాలల్లో ఒకటో తరగతి నుంచి 10వ తరగతి వరకు విద్యార్థులకు పంపిణీకి 67, 788 పాఠ్యపుస్తకాల అవసరం కాగా, మండలానికి కేవలం 42,325 పాఠ్యపుస్తకాలు మాత్రమే చేరుకున్నాయి మరో 25,460 పాఠ్యపుస్తకాలు రావాల్సి ఉంది. దీంతో అరకొరగా వచ్చిన పుస్తకాలను విద్యార్థులకు పంపిణీకి అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. కాగా మిగతా పుస్తకాలను కూడా పంపిణీకి చర్యలు చేపట్టాలని విద్యార్థులు, తల్లిదండ్రులు కోరుతున్నారు.

పశువులకు టీకాలు వేయాలి

ప్రజాశక్తి -కోటవురట్ల : సీజన్‌లో పశువులకు గొంతువాపు, జబ్బవాపు వ్యాధులు సోకకుండా ముందస్తు టీకాలు అందించాలని పశుసంవర్ధక శాఖ డిప్యూటీ డైరెక్టర్ సిహెచ్ నరసింహులు అన్నారు గురువారం మండల పరిషత్ సమావేశ మందిరంలో కోటవురట్ల, మాకవరపాలెం మండలాల పరిధిలోని పశు వైద్య సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, వర్షాల సీజన్‌లో పశువులకు ప్రధానంగా జబ్బవ్యాధి గొంతువాపు వ్యాధులు వస్తాయని, అవి రాకుండా ఉండాలంటే ముందుగా వ్యాక్సినేషన్ చేయాలని సూచించారు. పాడు పశువులకు రోగాలు దరిచేరకుండా రైతులకు అవగాహన కల్పించాలన్నారు. పాడి రైతులకు పశుగ్రాస విత్తనాలు అందజేయాలన్నారు, సిబ్బంది సమయపాలన పాటించి విధులు నిర్వహించాలని సూచించారు.అసిస్టెంట్ డైరెక్టర్ సింహాద్రప్పడు, రెండు మండలాల పశువైద్యులు,పాల్గొన్నారు.

'నీట్' అవకతవకలపై ఎస్‌ఎఫ్‌ఐ నిరసన

● మళ్లీ నిర్వహించాలి : సంఘం జిల్లా అధ్యక్షుడు గీతాకృష్ణ

నీట్ అవకతవకలపై నర్సీపట్నంలో చేపట్టిన ఎస్‌ఎఫ్‌ఐ నిరసన ర్యాలీ

ప్రజాశక్తి-నర్సీపట్నం టౌన్ : దేశవ్యాప్తంగా వైద్య కోర్సుల్లో ప్రవేశానికి నిర్వహించే నీట్ పరీక్షలో పెద్ద ఎత్తున అక్రమాలు, అవకతవకలు చోటుచేసుకున్న నేపథ్యంలో పాత పరీక్షను రద్దుచేసి మళ్లీ నిర్వహించాలని ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా అధ్యక్షులు జి.గీతాకృష్ణ డిమాండ్ చేశారు. గురువారం నర్సీపట్నంలో నీట్ పరీక్షలో అక్రమాలపై నినాదాలు చేస్తూ నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా గీతాకృష్ణ మాట్లాడుతూ, కేంద్రంలో మోడీ నేతృత్వంలోని ఎన్‌డిఎ సంకీర్ణ ప్రభుత్వం లక్షలాది మంది విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతోందని ఆరోపించారు. రెండు చోట్ల నీట్ నిర్వహణలో అక్రమాలు జరిగాయని అంగీకరించిన కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ దీనిపై విచారణ జరిపిస్తామనిగానీ, అభ్యర్థులకు న్యాయం చేస్తామనిగానీ ప్రకటించడకపోవడం దారుణమన్నారు. తక్షణమే నీట్ పరీక్షలో జరిగిన అవకతవకలపై న్యాయ విచారణ జరిపించాలని కోరారు. నిరసన ర్యాలీలో ఎస్‌ఎఫ్‌ఐ డివిజన్ ప్రెసిడెంట్ గౌతమ్, డివిజన్ సభ్యులు భూషణ్, మను, మోహన్, దుర్గ పాల్గొన్నారు.

యలమంచిలి :వైద్య కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన 'నీట్' పరీక్షల్లో పెద్ద ఎత్తున జరిగిన అక్రమాలు, అవకతవకలపై విచారణ జరిపించాలని కోరుతూ ఎస్‌ఎఫ్‌ఐ యలమంచిలి డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో గురువారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా ఉపాధ్యక్షులు ఎం.బాలాజీ మాట్లాడుతూ నీట్‌లో 67 మంది విద్యార్థులకు 720 మార్కులు రావడం ఆశ్చర్యంగా ఉందన్నారు. నీట్ పరీక్షల్లో అవకతవకలకు మోడీ ప్రభుత్వం బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. సుప్రీం కోర్టు జోక్యంతో రెండు చోట్ల అవకతవకలు జరిగినట్లు ప్రభుత్వ ఒప్పుకుందన్నారు. ఎన్‌టిఎను మెరుగుపర్చాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. పరీక్షల పేరుతో విద్యను కేంద్రీకరించడం తగదన్నారు. కార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు కేశవ, శ్రీను, అప్పలరాజు, విజయ్, గణేష్, పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

సూక్ష్మ కళాకారుడు రవి ప్రతిభ

చెక్కపై చెక్కిన యోగాసనాల ఆకృతి

ప్రజాశక్తి - నక్కపల్లి: మండలంలోని చినదొడ్డిగల్లు గ్రామానికి చెందిన సూక్ష్మ కళాకారుడు దార్ల రవి ఈనెల 21న ప్రపంచ యోగా దినోత్సవం పురస్కరించుకొని తన సూక్ష్మ కళను ప్రదర్శించాడు. చెక్కపై ఆసనాల ఆకృతిలో ఇంగ్లీషులో యోగా అనే పదాన్ని అద్భుతంగా తీర్చిదిద్దాడు. ముందుగా యోగా దినోత్సవం పురస్కరించుకుని యోగా గురువులకు శుభాకాంక్షలు తెలిపాడు. నిత్యం యోగా చేయడం వలన సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని, ప్రతి ఒక్కరూ యోగా చేయడం అలవర్చుకోవాలని కోరాడు .

ఘనంగా యోగా దినోత్సవం

యోగాసనాలు వేస్తున్న శ్రీప్రకాష్ విద్యార్థులు

ప్రజాశక్తి పాయకరావుపేట : స్థానిక శ్రీప్రకాష్ విద్యాసంస్థల్లో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఉత్సాహం గా జరుపుకున్నారు. విద్యార్థులు వివిధ యోగాసనాలను ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లా డుతూ, నిత్యం యోగా సాధన చేయడం ద్వారా విద్యార్థులలో మంచి జ్ఞాపక శక్తి, మానసిక ప్రశాంతత కలుగుతుందని, మనసులోని అంతర్గత శక్తి, శారీరక మానసిక స్థితి మెరుగువడుతుందన్నారు. యోగాసనాల ద్వారా బాధ, ఒత్తిడి, ఆందోళనలను అధిగమించే శక్తి లభిస్తుందని, మనసును శాంతపరిచి సమతుల్యత సాధించడానికి యోగాభ్యాసం ఉపకరిస్తుం దన్నారు. ఈ సందర్భంగా పలు జాతీయ స్థాయి యోగా పోటీలలో బహుమతులు సాధించిన శ్రీ ప్రకాష్ విద్యార్థులు క్లిష్టమైన ఆసనాలను వేసి అందరినీ ఆకట్టుకున్నారు. కార్యక్రమంలో శ్రీ ప్రకాష్ విద్యా సంస్థల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రామోజీరావుకు ఘననివాళి

రామోజీకి నివాళులర్పిస్తున్న కూటమి నాయకులు

ప్రజాశక్తి -నక్కపల్లి : ఈనాడు గ్రూప్ సంస్థల చైర్మన్ రామోజీరావుకు బిజెపి మండల శాఖ అధ్యక్షులు కోసూరి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో బుధవారం కూటమి నేతలు ఘనంగా నివాళులర్పించారు. స్థానిక బిజెపి కార్యాలయం వద్ద బిజెపి, జనసేన కూటమి నాయకులు రామోజీరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన సేవలు కొనియాడారు. కార్యక్రమంలో కూటమి నాయకులు పోలినాటి నానాజీ,కోసూరు నాని బాబు,దార్ల శ్రీనివాసు, కె అప్పారావు, వాసు, బంగారు శివ, లోకేష్, తూము గణేష్ , నరేంద్ర , పినపోతుల దుర్గ, భాస్కర్ పాల్గొన్నారు.

హోంమంత్రి దృష్టికి మత్స్యకార సమస్యలు

అనితకు వినతిపత్రం అందజేస్తున్న వెంకటేష్, మత్స్యకారులు

ప్రజాశక్తి -నక్కపల్లి : తమ సమస్యలను పరిష్కరించి, న్యాయం చేయాలని హోంమంత్రి వంగలపూడి అనితకు అమరావతి సచివాలయంలో గురువారం నక్కపల్లి టిడిపి మండల శాఖ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ ఆధ్వర్యంలో మత్స్యకారులు వినతిపత్రం అందజేశారు. మండలంలోని మత్స్యకార గ్రామాలైన రాజయ్యపేట, బోయపాడు, డిఎల్.పురం మత్స్యకారులు తమ సమస్యను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు.

తామంతా జీవనోపాధి కొరకు నంద్యాల జిల్లా, కొత్తపల్లి మండలం, వీరభద్రదుర్గం చీమల దిబ్బ గ్రామం వెళ్లి 40ఏళ్లుగా చేపలవేటతో జీవనోపాధి పొందుతున్నామని, ఫారెస్ట్ అధికారులు వచ్చి, ఆ ప్రాంతం సిఆర్‌జెడ్ పరిధిలో ఉందని వేట చేయవద్దని, గ్రామాన్ని ఖాళీ చేసి తక్షణమే వెళ్లిపోవాలని ఇబ్బందులు పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

ఎన్నికల సమయంలో కుటుంబాలతో సైతం ఓట్లు వేసేందుకు సొంత గ్రామాలకు వచ్చిన సమయంలో అటవీ శాఖ అధికారులు వచ్చి తమ బోటు ఇంజన్లు, వలలు పట్టుకొని వెళ్లి వెళ్లిపోయారని మంత్రి ఎదుట ఆవేదన వెల్లబుచ్చారు. వేట చేసుకుంటూ జీవనం పొందుతున్న తమను అకస్మాత్తుగా వెళ్లిపొమ్మంటే ఎలా బతకగలమని ,న్యాయం చేయాలని కోరారు. దీనిపై హోంమంత్రి అనిత స్పందిస్తూ, సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని, ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ధైర్యంగా ఉండమని మత్స్యకారులకు భరోసానిచ్చారు.

అమలు కాని ప్రభుత్వ ఆదేశాలు


చంద్రబాబు, పవన్ ఫోటోలు లేని మండల పరిషత్ కార్యాలయం

ప్రజాశక్తి-గొలుగొండ : స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ప్రభుత్వ ఆదేశాలు అమలు కాలేదు. ఎంపిడిఒ, ఎంపిపిలకు కేటాయించిన గదుల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఫోటోలను నేటికి ఏర్పాటు చేయలేదు. దీనిపై పరిపాలన అధికారి సత్యనారాయణను వివరణ కోరగా ఫోటోలకు ఆర్డర్ చేశామని రాగానే ఏర్పాటు చేస్తామని తెలిపారు.

డ్రగ్స్ అనర్థాలపై అవగాహన

● ఎన్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో డిగ్రీ కాలేజీలో సదస్సు

విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయిస్తున్న ఎక్సైజ్ ఎస్‌ఐ హనుమంతు

ప్రజాశక్తి - మాడుగుల: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో విద్యార్థులు డ్రగ్స్, ఇతర మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాలపై గురువారం అవగాహన కల్పించారు. మాదకద్రవ్యాల వినియోగం, రవాణాను నియంత్రించడమే లక్ష్యంగా కళాశాల ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ జి. జయలక్ష్మి అధ్యక్షతన నిర్వహించిన సదస్సులో మాడుగుల ఎక్సైజ్ ఎస్‌ఐ హనుమంతు మాట్లాడుతూ, మాదకద్రవ్యాల వినియోగం రవాణాల వల్ల కలిగే నష్టాలకు విద్యార్థులకు వివరించారు. వీటిని కలిగి ఉన్నా, తీసుకున్నా కలిగే శారీరక, మానసిక, ఆర్థిక, సామాజికంగా అనర్థాలను విద్యార్థులకు సోదాహరణం గా వివరించారు. కళాశాల జువాలజీ లెక్చరర్ డాక్టర్ పద్మశ్రీ,. తెలుగు లెక్చరర్ డాక్టర్ పులవర్తి పైడిరాజు మాట్లాడుతూ, మాదక ద్రవ్యాల వల్లఅమాయకులైన యువత బలి అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మాదకద్రవ్యాల నివారణకు కట్టుబడి ఉంటామని విద్యార్థులు, అధ్యాపకులతో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ రామ్‌కుమార్ ప్రతిజ్ఞను చేయించారు. కళాశాల పొలిటిక్స్ లెక్చరర్ ఎ బి.రాజు వందన సమర్పణ చేశారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు డాక్టర్ ఆర్‌వి. రమణమూర్తి, వి. అప్పలనాయుడు, ఎవిఆర్ ప్రసాదరావు, ఎకనామిక్స్ నాగేశ్వరరావు, కామర్స్ నాగేశ్వరరావు, బోధనేతర సిబ్బంది సులేమాన్, శ్రీనివాసరావు, ఎక్సైజ్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి
ఉద్యోగ విరమణ మరియు షష్టిపూర్తి శుభాకాంక్షలు
అతి తక్కువ ధరతో మీ ప్రకటన వేయబడును.
మీ సేవలు మరువలేనివి, మీరెక్కడున్నా మీ శ్రేయస్సును కోరుకుంటాం, అందించండి. ప్రజాశక్తి ద్వారా శుభాకాంక్షలు
మీ సహోద్యోగులు, మీ కుటుంబ సభ్యులు, బంధుమిత్రులలో ఎవరైనా రిటైర్ అవుతున్నారా? మరియు షష్టిపూర్తి మహోత్సవ శుభాకాంక్షలు తెలపాలనుకుంటున్నారా?
అయితే అందించండి వారికి అభినందన కుసుమాలు, ఆకాంక్షించండి వారి సుఖమయ జీవితాన్ని ప్రజాశక్తి ద్వారా తెలియజేయండి.
ఉద్యోగ విరమణ షష్టిపూర్తి మహోత్సవ శుభాకాంక్షలు
మరిన్ని వివరాలకు మా స్థానిక ప్రతినిధులను సంప్రదించండి

సిటీ	: 9490099125	పూర్ణమార్కెట్	: 9490099676
మధురవాడ	: 8008596645	జగదాంబ	: 9490099434
గాజువాక	: 9849392359	జివియంసి	: 9490099483
అనకాపల్లి	: 8008736188	ద్వారకానగర్	: 9490099672
చోడవరం	: 9490099141	కంచరపాలెం	: 9490099135
నర్సీపట్నం	: 9440280411	మాధవధార	: 9490099675
పాడేరు	: 9490099142		